## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly **BADAR** Qadian **Telugu**

సంపుటి 4

సంచిక 18

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**02 మే 2019, 26 షహ్బాన్ 1440, హి.ఖ, 02 హిజ్రత్ 1398, హి.శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قُلْ اِنَّ الْفَضْلَ بِيَدِ اللّٰهِ ۚ
يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ؕ
وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ○
يَّخْتَصُّ بِرَحْمَتِهٖ مَنْ يَّشَآءُ ؕ
وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ○

నీవు ఇట్లనుము " నిశ్చయముగా అనుగ్రహమంతయు అల్లాహ్ చేతిలో యున్నది. ఎవడిని అతడు ప్రేమించునో అతనికి ఇచ్చును. అల్లాహ్ సర్వ వరప్రదాత, సర్వజ్ఞుడు. "

తన అనుగ్రహము కొరకు కోరిన వానిని అతడు ఎన్నుకొనును. అల్లాహ్ సకల ఔదార్యములకు సేవధి.

(ఆలే ఇమ్రాన్: 74-75)

**దేవుని గ్రంథము ద్వారా తెలియునదేమనగా శాంత స్వభావం, రిక్త స్వభావంతో వ్యవహరించువారే నిష్టాపరులు. వారు అహంకారముతో సంభాషించరు. చిన్న పిల్లలు పెద్దవారితో సంభాషించినట్లుగా వారు మర్యాదతో సంభాషించెదరు. మన విజయమునకు సోపానమగు అన్ని మార్గములను మనము ఎంచుకోవలెను. అల్లాహ్ తాలా ఎవరికి భాకి లేదు. అతడు కేవలం ధార్మికతనే ఆశించుచున్నాడు. ధార్మికతను అనుసరించువారే ఉన్నత స్థాయికి చేరుకొందరు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### నిరాడంబరం మరియు పేదరికపు జీవితంను జీవించుము :-

నిరాడంబరం మరియు పేదరికపు జీవనం జీవించాలనునది నిష్టాపరులకు ఒక నిబంధన గలదు. ధార్మికతలో ఇది ఒక భాగము. ఫలితముగా మనము దీని ద్వారనే కోపమును, అక్రమమైన వాటిని ఎదుర్కొనగలము. ప్రముఖ దైవజ్ఞానులు, సత్యవంతులు కూడ చివరి మరియు అంతిమ ఘట్టముగా కోపమును అణచివేసుకోవడంనే భావించుదురు. అహం, గర్వము వలన కోపము వస్తుంది. అదే విధముగా కొన్ని సార్లు కోపం వలన అహం గర్వము వస్తుంటాయి. ఎందుకనగా మానవుడు ఇతరులపై తనకు ప్రాధాన్యతను కల్పించుకున్నప్పుడే కోపం వస్తుంది. కావున నా జమాఅత్ సభ్యులు పరస్పరం ఒకరు మరొకరిని తక్కువ, ఎక్కువ చేసి చూసుకోవడంను లేదా ఇతరులపై తమకు ప్రాధాన్యతను కల్పించుకోవడంను లేదా ఇతరులను చులకనగా చూడడంను నేను ఇష్టపడను. ఎవరు గొప్పవారు, ఎవరు అధములు అనే విషయాన్ని దేవుడు ఎరుగును. ఇలాంటి ఆలోచనలు ఒక రకమైన కుంచిత భావాములనబడును. ఇలాంటి కుంచితభావములు ఒకవేళ ఎవరిలోనైన ఉన్నచో , అది విత్తనంగా పెరిగి వారి నాశనానికి కారణమగుననే భయం నాకు గలదు. కొందరు సంపన్నులతో ఎంతో వినయంగా వ్యవహరిస్తుంటారు. కాని వాస్తవానికి ఒక నిస్సహాయుడి విన్నపంను నిస్సహాయస్థితిలో వినువాడు, అతనికి మనస్సుతృప్తి కల్గించువాడు, అతని విన్నపంను గౌరవించువాడు, అతనికి బాధ కల్గించు ఏ పదమును ఉచ్చరించనివాడు అసలైన సంపన్నుడు. అల్లాహ్ తాలా ఇలా తెలిపెను. వలా తనాబజు బిల్ అల్ఖాబ్ బిఇసల్ ఇస్మూల్ ఫుసూఖూ బఅదల్ ఈమాని వమన్ లమ్ యతుబ్ ఫ ఉలాయిక హుముజ్జ్వాలిమూన్ (అల్ హుజరాత్: 12) అనగా ఒకరు మరొకరి నామమును చెరచుచు పిలువరాదు. ఇలాంటి చర్య దుష్టత్వమనబడును. ఎవరైన ఇతరుల నామమును చెరుచుచు పిలిచినచో వారుకూడ అలా చెరుచుచు పిలువబడక ముందే చనిపోరు. కావున తమ సోదరులను చులకనగా చూడకుము. ఒకే సెలయేరు నుండి అందరు నీరు త్రాగవలసి యున్నప్పుడు ఎవరి అదృష్టంలో ఎక్కువ త్రాగుదురని వ్రాసి ఉందో ఎవరికి తెలుసు. గౌరవనీయులు, ఉత్తములు అనే బిరుదులు ప్రాపంచిక వ్యవహారముల వలన లభించవు. దేవుని దృష్టిలో నిష్టాపరుడే అసలైన గౌరవనీయుడు. ఇన్న అక్రమకుం ఇందల్లాహి అత్ఖాకుం ఇన్నల్లాహ అలీమున్ ఖబీర్. (అల్ హుజ్రాత్: 14)

### కుల విశిష్టత:-

నేడు ఉన్నటువంటి కులాలు ఏదేని సౌజన్యతకు నిదర్శనం కావు. అల్లాహ్ తాలా కేవలం గుర్తింపు కొరకు మాత్రమే ఈ కులాలను పుట్టించాడు. నేటి కాలంలో నాలుగు తరాలు గడిచిన తరువాత వారి అసలు కులం ఏమిటో గుర్తించలేక పోవుచున్నాము. నా దృష్టిలో కులానికి ఎలాంటి ప్రాధాన్యత లేదని అల్లాహ్ తాలా తేల్చి చెప్పిన తరువాత కూడా కులాల విషయంలో తగువులాడుకోవడం నిష్టాపరుని లక్షణం కాదు. నిజమైన కీర్తి ప్రతిష్టలకు మూలం నిష్టాపరతయే.

### నిష్టాపరులు ఎవరు?:-

దేవుని గ్రంథము ద్వారా తెలియునదేమనగా శాంత స్వభావం, రిక్త స్వభావంతో వ్యవహరించువారే నిష్టాపరులు. వారు అహంకారముతో సంభాషించరు. చిన్న పిల్లలు పెద్దవారితో సంభాషించినట్లుగా వారు మర్యాదతో సంభాషించెదరు. మన విజయమునకు సోపానమగు అన్ని మార్గములను మనము ఎంచుకోవలెను. అల్లాహ్ తాలా ఎవరికి భాకి లేదు. అతడు కేవలం ధార్మికతనే ఆశించుచున్నాడు. ధార్మికతను అనుసరించువారే ఉన్నత స్థాయికి చేరుకొందరు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాంలు తమ వంశ పారపర్యము వలన గౌరమును పొందలేదు. కాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తండ్రిగారైన అబ్దుల్లాహ్ అన్యారాధుడు కాడనే మా విశ్వాసం. అంత మాత్రమున వారు ప్రవక్తృత్వంను హుజూర్ (స)కు వారసత్వంగా ఇవ్వలేదు. ఇది కేవలం దైవానుగ్రహం మాత్రమే. వారి (స) స్వభావంలో ఉన్న సులక్షణాలు వారి(స)కి దైవానుగ్రహం లభించుటకు కారణముగా నిలిచెను. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం వారి(అ)లో ఉన్న సత్యత, ధార్మికత వలనే తమ (అ) కుమారుడిని బలి ఇచ్చుటకు వెనుకాడలేదు. స్వయంగా అగ్నికి ఆహుతి చేయబడిరి. మన ప్రియతమ నాయకుడు, దైవ సంభోదకుడు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛత, సవినయమును దర్శించుము.వారు (స) అన్ని రకాల చెడులను ఎదుర్కొనిరి. రకరకాల కష్టాలను, బాధలను అనుభవించిరి. ఈ స్వచ్ఛత, సవినయము వలనే అల్లాహ్ తాలా వారిపై అనుగ్రహమును చూపెను. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. اِنَّ اللّٰهَ وَمَلٰٓئِكَتَهٗ يُصَلُّوْنَ عَلَى النَّبِيِّ ؕ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا صَلُّوْا عَلَيْهِ وَسَلِّمُوْا تَسْلِيْمًا (الاحزاب:57) అనగా అల్లాహ్, అతని దేవదూతలు నిశ్చయముగా సందేశహరునిపై దయానుగ్రహములు పంపుదురు. ఓ విశ్వాసులారా! మీరు కూడ అతనిపై దరూద్, శాంతిని తరుచుగా పంపుడు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 29-30)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించనున్న మొదటి అనుచరుని పేరు హజ్రత్ తులైబ్ బిన్ ఉమైర్(రజి). వీరి ఉర్ఫ్ అబూఅది. వీరి తల్లిగారి పేరు అర్వ, వీరు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త (తండ్రి సోదరి) అయిన అబ్దుల్ ముత్తలిబ్ కుమార్తె. నేను ముందుగా తెల్పినట్లుగా వీరి ఉర్ఫ్ అది. ఆరంభములో ఇస్లాం స్వీకరించిన వారిలో వీరొకరు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌ను ప్రచార కేంద్రముగా కొనసాగిస్తున్న రోజులలో వీరు (రజి) ఇస్లాంను స్వీకరించిరి.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానించినందుకు ఒక అన్యారాధుడిని గాయ పరచిన మొట్ట మొదటి వ్యక్తి వీరేనని ఇస్లాం చరిత్రలో గలదు. దీని వివరణ ఇట్లు గలదు. ఒక రోజు ఔఫ్ బిన్ సిబ్రహ్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించసాగెను. హజ్రత్ తులైబ్ ఒంటె దౌడ ఎముకతో కొట్టి అతన్ని గాయపరిచెను.

అనగా పవిత్ర ఖుర్ఆన్‌ను నేర్చుకొనుటకు ఏ నలుగురు అనుచరుల పేర్లను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్తావించినారో వారిలో ఒకరు వీరమరణం పొందిరి.

వారిని వారి పూర్వీకుల నామముతో గుర్తుపెట్టుకొనుడు. ఇది అల్లాహ్ దృష్టిలో న్యాయసమ్మతమైనది. మీరు వారి పూర్వీకులను ఎరుగనిచో వారు ధర్మ విషయములలో మీ సోదరులు, మీ మిత్రులు. ఈ విషయంలో మీరు చేసిన తప్పిదమునకు మీకెట్టి పాపము లేదు. కాని మీ హృదయములు తెలిసి సంపాదించినది (పాపము). అల్లాహ్ క్షమాగుణ ప్రపూర్ణుడు, పరమ కారుణ్యమూర్తి.

ఈ విషయమును సదా గుర్తుంచుకోగలరు. ఇక్కడ కూడ దూరము ఎక్కువ యున్నచో, ఇక్కడికి రావడానికి సమయము లేకున్నచో అహ్మదీయుఉల తమ తమ గుహములలో నమాజ్ కేంద్రములను ఏర్పాటు చేసుకొని అక్కడ నమాజ్ బాజమాఅత్ చదవలగరు. ఈ ఆదేశములను పాటించుటకు అల్లాహ్ తఆలా అందరిని అనుగ్రహించుగాక!(ఆమీన్).

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 29 మార్చి 2019 ( 29 అమాన్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

నేడు నేను ప్రస్తావించనున్న మొదటి అనుచరుని పేరు హజ్రత్ తులైబ్ బిన్ ఉమైర్(రజి). వీరి ఉర్ఫ్ అబూఅది. వీరి తల్లిగారి పేరు అర్వ, వీరు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త (తండ్రి సోదరి) అయిన అబ్దుల్ ముత్తలిబ్ కుమార్తె. నేను ముందుగా తెల్పినట్లుగా వీరి ఉర్ఫ్ అది. ఆరంభములో ఇస్లాం స్వీకరించిన వారిలో వీరొకరు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌ను ప్రచార కేంద్రముగా కొనసాగిస్తున్న రోజులలో వీరు (రజి) ఇస్లాంను స్వీకరించిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 93, తులైబ్ బిన్ ఉమర్ (రజి), దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్ లబ్నాన్ 2003)

అబూ సల్మా బిన్ అబ్దుర్రహ్మాన్ ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ తులైబ్ బిన్ ఉమర్ (రజి)దారే అర్కమ్‌లో ఇస్లాంను స్వీకరించిరి. ఆ తర్వాత వారు (రజి) వారి తల్లి వద్దకు వెళ్ళి "నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించి, సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ తఆలాను విశ్వసించినాను" అని తల్లికి విన్నవించుకోగా అందుకు బదులుగా వారి తల్లి "నీ సహాయము, సహకారమునకు నీ మామయ్య కుమారులు అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కువ అర్హులు'' అని సమాధానమిచ్చెను. నీవు ఇస్లాంను సీఽ్వకరించి చాలా మంచి పని చేశావని పొగిడిరి. అనంతరం "అల్లాహ్ ప్రమాణము! మా స్త్రీలలో పురుషుల వలె శక్తి యున్నచో మేము కూడ తప్పకుండా వారిని అనుసరించేవారము, వారికి సహాయ సహకారాలు అందించేవారము" తమ అభిప్రాయమును వ్యక్తపరిచెను. అందుకు హజ్రత్ తులైబ్ (రజి) "అటులైనచో మీరు ఇస్లాం స్వీకరించి, నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ఎందుకు అనుసరించడం లేదు?, మీ సోదరుడు హంజ కూడ ఇస్లాం స్వీకరించారు కదా?" అని ఉత్సాహంతో ప్రశ్నించిరి. వారి (రజి) ఉద్వేకం ఏ విధముగా ఉందో చూడుము. అందుకు వారి తల్లి "నేను నా సోదరీమణుల స్పందన చూసిన తర్వాత నేను కూడ వారిలో చేరుతాను" అని సమాధానమిచ్చెను. మరల హజ్రత్ తులైబ్(రజి) తమ తల్లితో "అల్లాహ్ సాక్షిగా నేను మీతో వేడుకొనునదేమనగా! మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లి వారికి సలాం తెలపండి, వారిని ధృవీకరించండి, అల్లాహ్ తప్ప మరెవరు ఆరాధనకు అర్హులు లేరని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ సందేశహరులని సాక్ష్యమివ్వండి" అని ప్రాధేయపడగా అప్పుడు వారి తల్లి కూడ " అల్లాహ్ తఆలా తప్ప మరెవరు ఆరాధనకు అర్హులు లేరని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ సందేశహరులు" అని సాక్ష్యమిచ్చిరి. అనంతరం వారు తమ వాక్చాతుర్యం తో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు రక్షణ కల్పించడమే గాకుండా హుజూర్ (స)కు సహకరించాలని, వారి పట్ల విధేయత చూపించాలని తమ కుమారున్ని కూడ ఆదేశించారు. (అల్ ముస్తద్రికు అల సహీఅయిన్, సంపుటి 3, పుట 266, కితాబ్ మఅరుఫతుస్సహాబ జికర్ మనాకిబ్ తులైబ్ బిన్ ఉమైర్(రజి) హదీస్ 5047, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్ 2002)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానించినందుకు ఒక అన్యారాధుడిని గాయ పరచిన మొట్ట మొదటి వ్యక్తి వీరేనని ఇస్లాం చరిత్రలో గలదు. దీని వివరణ ఇట్లు గలదు. ఒక రోజు ఔఫ్ బిన్ సిబ్రహ్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించసాగెను. హజ్రత్ తులైబ్ ఒంటె దౌడ ఎముకతో కొట్టి అతన్ని గాయపరిచెను. మీ కుమారుడు ఏమి చేసినాడో మీరు చూడలేదా? అని ఒకరు వారి తల్లికి ఫిర్యాదు చేయగా, వారి తల్లి **ఇన్న తులైబన్ నసరబ్న ఖాలిహి – వ సఆహు ఫీజ దమిహి వ మాలిహి** అని సమాధానమిచ్చెను. అనగా తులైబ్ తన మామ

కుమారునికి సహాయము చేసెను. అతడు తన రక్తము, ధనముతో సానుభూతి తెలిపెను. కొన్ని కథనముల ప్రకారము హజ్రత్ తులైబ్ అబూ ఇహాబ్ బిన్ అజీజ్ దార్మిని గాయపర్చినట్లు గలదు. కాగా మరి కొన్ని కథనాలలో హజ్రత్ తులైబ్ అబూ లహబ్ లేదా అబూజహల్‌ను గాయపర్చినట్లు గలదు. మరో కథనము మేరకు హజ్రత్ తులైబ్ (రజి) దాడి చేసిన విషయము గురించి వారి తల్లికి ఫిర్యాదు చేయబడగా వారి తల్లి ఇట్లనిరి. సత్యముతో అవతరించిన తన మామ కుమారుడిని అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించిన రోజే తులైబ్‌నకు ఉత్తమోత్తమ రోజు. (అల్ అసాబ ఫిత్తమీజి, సంపుటి 3, పుట 439, తులైబ్ బిన్ ఉమర్(రజి), దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995), ( అల్ ముస్తద్రికుల్ అలా సహియైయిన్ లిల్ హాకిమ్, సంపుటి 4, పుట 57, కితాబ్ మఅరుఫతుస్సహాబ జికర్ అర్వా బిన్త్ అబ్దుల్ ముత్తలిబ్, హదీస్ 6868, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

హజ్రత్ తులైబ్(రజి) ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసిన ముస్లిములలో ఒకరు. కాని ఖురైషీయులందరు ముసల్మానులైనారని అపోహ ఎబిసీనియాకు వ్యాపించినప్పుడు, కొందరు ముసల్మానులు మక్కాకు తిరిగి వచ్చిరి. వారితో పాటు వీరు (రజి) కూడ తిరిగి వచ్చారు (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 169, జికర్ మాల్కి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మిన్ ఖౌమిఅ మినల్ అజి, దారుల్ ఇబ్నే హజమ్, బెహ్రూత్ 2009)

ఎబిసీనియా ప్రస్థానమును గూర్చి నేను గతంలో కూడ వివరణాత్మకముగా తెలిపాను. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) ఆలోచనల ప్రకారం అందరు కాకుండా కొందరు చరిత్ర కారులు ఇలా పొందు పర్చినారు. ఈ ముసల్మానులు ఎబిసీనియాకు వెళ్ళి చాలా రోజులు కాక ముందే ఖురైష్‌లందరు ఇస్లాంను స్వీకరించారని, మక్కా ప్రాంతమంతయు శాంతియుతముగా యున్నదని ఒక పుకారు ఎబిసీనియాకు చేరుకుంది. ఫలితముగా కొందరు ముందు వెనకా ఆలోచించకుండా మక్కాకు తిరిగి వచ్చిరి. ఆ తరువాత ఆ వార్త అసత్యమైనదని తెలుసుకున్నారు. కొన్ని వారాల క్రితమే ఈ విషయమును గూర్చి నేను సవివరముగా జుమా ప్రసంగములో తెలియజేసాను. మొత్తానికి వారు తిరిగి వచ్చిన తరువాతయే వాస్తవము వారికి తెలిసింది. వాస్తవము తెలియగానే కొందరు వెనుదిరిగి మరల ఎబిసీనియాకు వెళ్ళిపోగా, కొందరు మక్కాకు చెందిన సంపన్నుల అభయంతో, మరి కొందరు మక్కాకు చెందిన నాయకుల అభయంతో మక్కాలోకి ప్రవేశించిరి. ఎందుకనగా ఈ వార్త అసత్యమైనది. ఇలా అసత్యవార్త ఎలా? ఎందుకు వ్యాపించినది? అనే విషయమును కూగ నేను గతంలో వివరముగా ప్రస్తావించాను, కావున మరల ఇక్కడ ఈ విషయమును ప్రస్తావించవలసిన అవసరం లేదు.

మొత్తానికి ఖురైష్‌ల దౌర్జన్యము, వారు పెట్టే బాధలు, చిత్ర హింసలు రోజు రోజుకు పెరుగుచున్నందున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతితో ముసల్మానులు రహస్యముగా ప్రస్థానము చేయుచుండిరి. ఒకవైపు ఎబిసీనియాకు ప్రస్థానం చేసిన వలస వాదుల సంఖ్య 101కి చేరుకుంది. వారిలో 18 మంది మహిళలు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కేవలం కొందరు మాత్రమే మిగిలి యుండిరి. అలా ఆ పుకారు వలన ఎబిసీనియా నుండి తిరిగి మక్కా చేరుకొని ఆ వార్త పుకారు అని తెలుసుకున్న తరువాత మరల ఎబిసీనియా వైపు ప్రస్థానం చేసిన ముసల్మానుల ప్రస్థానంను ఎబిసీనియా రెండవ ప్రస్థానమని చరిత్రకారులు నామకరణం చేశారు. (సీరత్ ఖాతమున్నబీయ్యాన్ పుట 147-149, మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ)

హజ్రత్ తులైబ్ (రజి) మక్కా నుండి ప్రస్థానం చేసి మదీనా చేరుకున్న తరువాత వారు (రజి) హజ్రత్ అబ్దుల్లా బిన్ సలమ అజ్లాని గృహములో బస చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తులైబ్ (రజి) మరియు హజ్రత్ మున్జిర్ బిన్ అమ్రూ (రజి)ల మధ్య సోదర భావనను ఏర్పర్చిరి. హజ్రత్ తులైబ్ (రజి) బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు గొప్ప గొప్ప అనుచరులలో లెక్కింపబడేవారు. వీరు (రజి) హిజ్రి 13వ సం॥లో జరిగిని అజ్నాదైన్ యుద్ధంలో పాల్గొనిరి. ఆ యుద్ధములోనే వీరు 35 సంవత్సరాల వయస్సులో వీర మరణం పొందిరి. అజ్నాదైన్ సిరియాలోని ఒక ప్రాంతం పేరు. ఆ ప్రాంతములో ముసల్మానులకు మరియు ఈరానీయులకు హిజ్రి 13వ సం॥లో యుద్ధం జరిగింది. కాని కొందరు చరిత్రకారులు హజ్రత్ తులైబ్ (రజి) యర్మూఖ్ యుద్ధములో వీరమరణం పొందినట్లు పేర్కొన్నారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 91, తులైబ్ బిన్ ఉమైర్ (రజి), దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)(ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 94, తులైబ్ బిన్ ఉమైర్ (రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లబ్నాన్ 2003) ( ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 129, అజ్నాదైన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ సాలిమ్ మౌలా అబీ హుజైఫా(రజి). వీరి ఉర్ఫ్ అబూఅబ్దుల్లాహ్ కాగా, వీరి తండ్రి పేరు మఅఖిల్. వీరు ఈరాన్ దేశంలోని ఇస్తఖర్ ప్రాంతానికి చెందినవారు. వీరు గొప్ప అనుచరులలో పరిగణించబడేవారు. వీరు కూడ ముఅజిర్‌లలో ఒకరు. వీరు ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందే మదీనాకు ప్రస్థానము చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సాలిమ్, మఆజ్ బిన్ మాఅసన్‌ను పరస్పరం సోదరులుగా చేసిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 382-383, సాలిమ్ మౌలా అబి ఉజైఫా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

హజ్రత్ సాలిమ్ హజ్రత్ అబూ హుజైఫా భార్య సుబైత బిన్త్ యఅర్ బానిసలలో ఒకరు. హజ్రత్ సుబైత హజ్రత్ సాలిమ్ (రజి)కు సాయిబగా ప్రకటిస్తూ స్వతంత్రమునిచ్చిరి. నాటి కాలంలో బానిసలకు స్వతంత్రమును ప్రసాదించుటకు ఒక అచారము ఉండేది. అదేమనగా ఏ బానిసకైన స్వతంత్రమును ప్రసాదించినప్పుడు ఒకవేళ అతడు మరణించినచో అతని ఆస్థికి వారసులుగా అతనికి స్వతంత్రమును కల్పించిన వారిని పరిగణించే వారు. ఒక బానిసను కేవలం దైవమార్గంలో ఎలాంటి పరిహారం తీసుకోకుండా వదిలివేయడంను సాయిబ అంటారు. ఇప్పుడు దీని అర్థమేమనగా ఇకపై స్వతంత్రము పొందిన బానిస మరణించినను అతని ఆస్థికి స్వతంత్రమును కల్పించిన వ్యక్తి వారసుడు కాడు. హజ్రత్ సాలిమ్ (రజి)ను హజ్రత్ అబూ హుజైఫా (రజి) దత్తపుత్రుడిగా స్వీకరించెను. ఆ తరువాత నుండి హజ్రత్ సాలిమ్ (రజి) సాలిమ్ బిన్ అబూ హుజైఫా అని పిలువబడే వారు. ఆపై హజ్రత్ అబూ హుజైఫా (రజి) తమ మేన కోడలు ఫాతిమ బిన్త్ వలీద్‌తో హజ్రత్ సాలిమ్ (రజి) వివాహం జరిపించినారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 63, సాలిమ్ మౌలా అబి హుజైఫా (రజి), దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)( అల్ ముస్తద్రికుల్ అలా సహియైయిన్ సంపుటి 4, పుట 434, (అనుబంధము) ఇస్తియాఖు అయే ముస్తాఖ్ ప్రింటర్ లాహోర్ 2012)

మరల ఇలా కూడ చెప్పుకోవడం జరుగుతుంది. అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరించినప్పుడు అనగా (అల్ అహ్జాబ్: 6) అనగా వారిని వారి పూర్వీకుల నామముతో గుర్తుపెట్టుకొనుడు. ఇది అల్లాహ్ దృష్టిలో న్యాయసమ్మతమైనది. మీరు వారి పూర్వీకులను ఎరుగనిచో వారు ధర్మ విషయములలో మీ సోదరులు, మీ మిత్రులు. ఈ విషయంలో మీరు చేసిన తప్పిదమునకు మీకెట్టి పాపము లేదు. కాని మీ హృదయములు తెలిసి సంపాదించినది (పాపము). అల్లాహ్ క్షమాగుణ ప్రపూర్ణుడు, పరమ కారుణ్యమూర్తి.

ఈ సూక్తి అవతరించిన తరువాత హజ్రత్ సాలిమ్ మౌలా అబూ హుజైఫా అని పిలువబడ సాగిరి. అంతకు ముందు అబూ హుజైఫా కుమారుడని పిలువబడేవారు. కాని తరువాత కాలంలో వీరు బానిసత్వం నుండి విమోచనం పొందిన తరువాత స్వతంత్ర బానిస లేదా స్వతంత్రము పొందిన మిత్రుడని పిలువబడేవారు. ముహమ్మద్ బిన్ జాఫర్ ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ అబూ హుజైఫా(రజి) మరియు హజ్రత్ సాలిమ్ మౌలా అబి హుజైఫా(రజి) ఇరువురు మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత హజ్రత్ అబ్బాద్ బిన్ బషర్ గృహములో బస చేసిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 62, అబూ హుజైఫా బిన్ ఉత్బా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 1990)

హజ్రత్ అబ్నే ఉమర్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ప్రారంభములో మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసిన ముఆజిర్లు ఖుబాకు సమీపంలో గల ఉస్బా ప్రాంతములో బస చేసిరి. హజ్రత్ సాలిమ్ (రజి) వారికి నమాజ్ చదువించేవారు. ఎందుకనగా వారు ఇతరులకన్న ఎక్కువగా ఖుర్ఆన్‌ను గుర్తుచేసి యుండిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 64, సాలిమ్ మౌలా అబూ హుజైఫా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 1990)

మసువూద్ బిన్ హునైద ఇట్లు ఉల్లేఖించిరి. మేము హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ఖుబాలో బస చేసినప్పుడు అక్కడ ఒక మస్జిద్‌ను చూశాము. అందులో బైతుల్ ముఖద్దస్ వైపు ముఖము త్రిప్పి నమాజ్ సలుపేవారు. హజ్రత్ సాలిమ్ మౌలా అబూ హుజైఫా (రజి) వారికి నమాజ్ చదువించేవారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 4, పుట 233, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 1990)

హజ్రత్ సాలిమ్ (రజి) ఖుర్ఆన్‌ను మధుర స్వరంతో పఠించేవారు. ఏ నలుగురు నుండి ఖుర్ఆన్‌ను నేర్చుకొమ్మని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించినారో ఆ నలుగురిలో హజ్రత్ సాలిమ్ మౌలా అబూ హుజైఫా (రజి) ఒకరు. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 382, సాలిమ్ మౌలా అబి హుజైఫా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ లబ్నాన్ 2003)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇలా లిఖించిరి. " విజ్ఞానం, వివేకంలో కొందరు స్వతంత్ర బానిసలు కూడ చాలా గొప్ప స్థాయికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే సాలిమ్ బిన్ ముఅఖిల్, మౌలా అబి హుజైఫా రజియాల్లాహు అనుహుంలు ప్రత్యేకమైన విద్యావేత్త అనుచరులలో ఒకరుగా పేరు గాంచినారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ నలుగురు అనుచరు నుండి ఖుర్ఆన్‌ను నేర్చుకొమ్మని సూచించిరి. వారిలో ఒకరు సాలిమ్ (రజి) కూడ ఉన్నారు. (సీరత్ ఖాతమున్నబీయ్యాన్ పుట 399, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి)).

ఈ విషయమును గూర్చి మరల వారు (రజి) చరిత్రాను సారం తెల్పుచూ ఈ విధముగా పేర్కొన్నారు. సాలిమ్ బిన్ ముఅఖిల్ (రజి)....... అబూ హుజైఫా (రజి) బిన్ ఉత్బా గారి స్వతంత్రము పొందిన సాధారణ బానిసయే అయినప్పటికి వారు విజ్ఞానం, విద్యలో ఎంతగా అభివృద్ధి సాధించినారనగా చివరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులకు ఏ నలుగురు అనుచరుల వద్ద ఖుర్ఆన్ విద్యను నేర్చుకొమ్మని బోధించినారో వారిలో ఒకరు సాలిమ్ (రజి). ఒక విధముగా హుజూర్ (స) తమ ఉప బోధకుడిగా భావించు స్థాయికి వీరు (రజి)చేరుకున్నారు. (సీరత్ ఖాతమున్నబీయ్యాన్ పుట 403, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ)

మరొక కథనములో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ఈ ఈ నలుగురు అనుచరుల నుండి మీరు ఖుర్ఆన్‌ను నేర్చుకొనుడు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసువూద్ (రజి) ప్రథమ స్థానంలో, హజ్రత్ సాలిమ్ మౌలా అబి హుజైఫా (రజి) రెండవ స్థానములో, హజ్రత్ ఉబయి బిన్ కఅబ్ (రజి) మూడవ స్థానంలో, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి) నాలుగవ స్థానంలో గలరు. (సహి బుఖారి కిలాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి , బాబ్ మనాకిబ్ సాలిమ్ మౌలా అబి హుజైఫా హదీస్ 3758)

ఒక కథనములో ఈ విధముగా గలదు. ఒకసారి హజ్రత్ ఆయిషా (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొనుటలో ఆలస్యమైనది. ఆలస్యముగా వచ్చుటకు గల కారణంను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగి తెలుసుకోగా, ఒక ఖారి ఖుర్ఆన్‌ను ఎంతో మధురముగా పఠించసాగెను. కావున ఆ పఠనమును వినుచుండగా ఆలస్యమైనదని సమాధానమిచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుప్పటి కప్పుకొని బయటికి వెళ్ళి చూడగా హజ్రత్ సాలిమ్ (రజి) పారయణం చేయుచుండిరి. అందుకు హుజూర్ (స) నా సమాజంలో నీవంటి ఖారిని పుట్టించినందుకు అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు అని తెల్పిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 383, సాలిమ్ మౌలా అబి హుజైఫా ప్రచురణ దారుల్ కుతుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 2003)

బదర్ యుద్ధములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయపడినప్పుడు హజ్రత్ సాలిమ్ (రజి)కు ఆ గాయమును కడుగు అదృష్టము లభించినది. ఖతాదా ఇట్లు ఉల్లేఖించిరి. బదర్ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నొసలు మరియు దంతాలు గాయపడ్డాయి. హజ్రత్ సాలిమ్ మౌలా అబి హుజైఫా (రజి) హుజూర్ (స) గాయాలను శుభ్రపరుచు చుండగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. తమ ప్రవక్తతో ఈ విధముగా వ్యవహరించిన జాతి ఏ విధముగా అభివృద్ధి చెందుతుంది. ఆ సమయంలో అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరించెను. లైస లక మినల్ అమ్రి షైఉన్ అవ్ యతూబ అలైహిం అవ్ యుఅజ్జిబహుం ఫ ఇన్నహుం జాలిమూన్ (ఆలే ఇమ్రాన్: 129) అనగా నీ వశములో ఏమియును లేదు. అతడు వారిని అనుగ్రహించ వచ్చును. వారిని శిక్షించవచ్చును. నిజమునకు వారు అన్యాయవర్తులు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 35, మన్ ఖతల మినల్ ముస్లిమైని యైమ ఉహద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 1990).

హజ్రత్ సాలిమ్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. ప్రళయదినమున ఒక జాతి ప్రవేశపెట్టబడును. దీనిని చాలా శ్రద్ధతో వినవలెను. తిహమ పర్వతమునకు సమానమగు పుణ్యఫలములు గల ఒక జాతి ప్రళయ దినమున ప్రవేశపెట్టబడును. (తిహమ అనునది అరబ్ సముద్రపు అంచున ఉన్నటువంటి ఒక పల్లపు ప్రదేశం పేరు. ఇది సీనా ప్రాంతము నుండి ప్రారంభమై అరబ్ దేశపు పశ్చిమ మరియు దక్షణల మధ్య వరకు వ్యాపించి యున్నది. తిహమ ఒక పర్వతశ్రేణుల పరంపర. ఇది ఖలీజ్ కుల్జుమ్ ప్రాంతాల నుండి ప్రారంభమవుతుంది.) కాని వారిని ప్రవేశ పెట్టగానే అల్లాహ్ తాలా వారి పుణ్యములన్నింటిని రద్దు చేయును. ఆ తరువాత వారిని నరకంలో వేయును. అప్పుడు హజ్రత్ సాలిమ్ (రజి) ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్ ! మా తల్లితండ్రులు మీపై త్యాగమగుదురు గాకా! మాకు అట్టి జాతి ఆనవాళ్ళు తెల్పుము. ఫలితముగా మేము వారిని గుర్తించెదము. మిమ్ము సత్యముతో అవతరింపజేసిన ఆ దైవం సాక్షిగా తెల్పుచున్నాను. నేను కూడ వారిలో ఒకరిని అని భీతిల్లుచున్నాను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. వీరు ఎలాంటి వారనగా (చాలా శ్రద్ధగా ఆలకించండి) ఉపవాసాలు ఉంటారు, నమాజ్‌లు సల్పుతుంటారు. రాత్రివేళలో తక్కువ సమయం నిద్ర పోతుంటారు. నఫిల్ కూడ సల్పుతుంటారు. కాని వీరి ముందు ఎప్పుడు నిషిద్ధమును ప్రవేశపెట్టినను వీరు అత్యుత్సాహం కనబర్చుదురు. అంతేగాకా ప్రాపంచిక ఆపేక్షణలో మునిగిపోవుదురు.

హలాల్ , హరామ్ అని ఏ మాత్రం పట్టించుకోరు. అందుకోసమే అల్లాహ్ తాలా వారి పుణ్యఫలములను రద్దు చేయును. (ఉర్దు దాయిరా మాఅరుఫుల్ ఇస్లామియా సంపుటి 6, పుట 851, తిహమ పదం అర్థం. దానిష్ గా, పంజాబ్‌లాహొర్ 2005)(మఅరుఫతుస్సహాబ లిఅబి నయీం సంపుటి 2, పుట 483, సాలిమ్ మౌలా అబి హుజైఫా హదీస్ 3456, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లబ్నాన్ 2002)

హజ్రత్ సౌబాన్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. నా సమాజంలోని కొందరు వ్యక్తులు ప్రళదినమున తిహమ పర్వతమునకు సమానముగా మెరుస్తున్న పుణ్యఫలములతో దేవుని ముందుకు వచ్చెదరు. కాని అల్లాహ్ తాలా ఆ పుణ్యములను వృదా అయినవని ప్రకటించి వాటిని గాలిలో కలిపివేయును. ఈ విషయమును గూర్చి కథనములో మరల ఈ విధముగా గలదు. అప్పుడు, ఓ రసూలుల్లాహ్! మా కోసం వారి గుర్తులను తెల్పగలరని సౌబాన్ విన్నవించుకొనెను. వారిని గూర్చి మాకు వివరముగా తెలియజేయుమని తద్వారా మేము వారిలో కలువకుండా ఉంటామని వేడుకొనిరి. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి. వారు మీ సోదరులే, మీ శరీరాకృతినేకల్గి యుందురు. అనగా మీ రూపురేఖలకు చెందినవారై మీ రంగులో యుందురు. వారు మీ వలే రాత్రి వేళలో ప్రార్థనల కోసం సమయంను వెచ్చించెదరు. కాని వారు అల్లాహ్ తాలా నిషేదించిన వాటివైపు వెళ్ళినచో వాటిని పట్టించుకోకుండా వాటిని నాశనం చేస్తూ, వాటిని అవమానపర్చెదరు. (సునన్ ఇబ్నే మాజా, కితాబు జహద్, బాబ్ జికరు జునూబ్, హదీస్ 4245)

అల్లాహ్ తాలా నిషేదించిన వాటిని, రద్దు చేసిన వాటిని వారు పట్టించుకోకుండా వినియోగించుదురు. హలాల్ మరియు హరామ్‌లను గూర్చి పట్టించుకోరు. వారు ప్రాపంచిక వ్యామోహంలో పడిపోవుదురు. కావున ఈ విషయంలో ఆలోచించవలసిన అవసరం గలదు. భీతిల్లవలసిన అవసరం గలదు. అల్లాహ్ తాలా అందరిని తమ తమ స్థితులను పరిశీలించుకొను భాగ్యమును కల్గించుగాకా!.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమైర్ కుమారుల పేర్లు సాలిమ్, వఖ్ది మరియు అబ్దుల్లాహ్. గొప్ప గొప్ప అనుచరుల పేర్లను తమ కుమారులకు పెట్టడం జరిగింది. వారిలో ఒక కుమారుని పేరు సాలిమ్. ఈ పేరును హజ్రత్ సాలిమ్ మౌలాఅబు హుజైఫా (రజి) పేరును అనుసరించి పెట్టడం జరిగింది. సయీద్ బిన్ ముసయ్యబ్ ఇలా ఉల్లేఖించిరి. నాతో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమ్రా ఇలా తెల్పిరి. నేను నా కుమారుడికి సాలిమ్ అని ఎందుకు నామకరణం చేసానో మీకు తెలుసా? అని నన్ను అడిగిరి. అందుకు నేను నాకు తెలియదు అని సమాధాన మిచ్చితిని. ఆ తరువాత వారే స్వయముగా నేను నా కుమారుడికి హజ్రత్ సాలిమ్ మౌలా అబి హుజైఫా (రజి) పేరులో ఉన్న గొప్పదనం వలన పేరు పెట్టినాను అని సమాధానమిచ్చిరి. నా కుమారుడికి వఖ్ది అని నేను ఎందుకు నామకరణం చేసానో మీకు తెలుసా? అని మరల అడుగగా, నాకు తెలియదని నేను సమాధానమిచ్చాను. నేను హజ్రత్ వఖ్ది బిన్ అబ్దుల్లాహ్ యర్బూఇ (రజి) పేరు గొప్పదనం వలన వఖ్ది అని నామకరణం చేశానని సమాధానమిచ్చెను. మరల వారు నేను నా కుమారుడికి అబ్దుల్లాహ్ అని ఎందుకు నామకరణం చేశానో తెలుసా అని ప్రశ్నించగా, నాకు తెలియదని సమాధానమిచ్చాను. అప్పుడు వారు నేను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రౌహా(రజి) అనే పేరులో గల గొప్పదనం కోసం నామకరణం చేశానని తెల్పిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 4, పుట 119, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

గొప్ప గొప్ప అనుచరులను ఈ విధముగా కూడ చాలా గౌరవించేవారు. అంతేగాకా ఒక ప్రత్యేక లక్ష్యంతో తమ పిల్లలకు వారి పేర్లను పెట్టేవారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమ్రా(రజి) ఇలా ఉల్లేఖించిరి. ఒక యుద్ధములో మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఉన్నాము. కొంత మంది భయపడిరి. చాలా భయంకరముగా యుద్దము జరుగుచుండగా కొందరు అనుచరులు భయపడినారు. నేను నా ఆయుధాలను పట్టుకొని వెళ్ళుచుండగా నా దృష్టి హజ్రత్ సాలిమ్ మౌలా అబి హుజైఫా (రజి)పై పడింది. వారు వద్ద కూడ వారి ఆయుధాలు గలవు. ముఖములో గాంభీరం, నిచ్చలత్వము గలదు. ఎలాంటి భయం వారి ముఖములో కనిపించలేదు. వారు ముందుకు వెళ్ళుతూనే ఉన్నారు. ఆ సత్పుర్షుని వెంట వెళ్ళాలని నేను భావించి వారి వెనకాల వెళ్ళుచుంటిని. అలా నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని, హుజూర్ (స) వద్ద కూర్చొని యుంటిని. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అయిష్టతను ప్రదర్శిస్తూ బయటికి వెళ్ళి, ఇలా సంభోదించిరి. ప్రజలారా! మీకు ఈ భయాందోళనలు ఎందుకు వచ్చాయి?. ఆ ఇరువురు విశ్వాసులు ప్రదర్శించిన ధైర్యసహసాలను మీరు కూడ ప్రదర్శించుడు. ( అత్తరీకుల్ కబీర్ సంపుటి 6, పుట 127, బాబుల్ అయిన్, హదీస్ 8538, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001) మీలో ఎలాంటి భయాందోళనలు ఉండకూడదు. ఏ విధముగానైతే హజ్రత్ సాలిమ్ మరియు వారి అనుచరులు వాగ్దానం చేసి ఎలాంటి భయాందోళనలు లేకుండా అట్టి క్లిష్ట పరిస్థుతులలో కూడ ఎంతో ధైర్యముగా స్థిరముగా పోరాడిరి.

ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా పేర్కొనిరి. మక్కా విజయ లభించిన తరవాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నగరానికి చుట్టు ప్రక్కల గల ప్రాంతాలకు చిన్న చిన్న సైనిక దళాలను పంపినారు. ఫలితముగా వారు ఆయా తెగలవారిని ఇస్లాం వైపు ఆహ్వానించిరి. కాని ఆ చిన్న చిన్న సైనిక దళాలకు యుద్దం చేయుటకు అనుమతిని ఇవ్వలేదు. కేవలం ప్రచారం కొరకు మాత్రమే పంపెను. యుద్ధం చేయుటకు ఏ మాత్రం అనుమతి లేకుండెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)ను బనూ జజీమా తెగవైపు ఇస్లాం సందేశం అందించటకు పంపిరి. ఆయా తెగల వారు హజ్రత్ ఖాలిద్ (రజి)ను చూడగానే ఆయుధాలు చేత బట్టిరి. హజ్రత్ ఖాలిద్ (రజి) వారితో ఇట్లనిరి. ప్రజలు ఇస్లాంను స్వీకరించారు. ఇప్పుడు ఆయుధాలు చేతపట్టవలసిన అవసరం లేదు. వారిలో ఒకరు జహద్ మనా అనే వ్యక్తి నేను ఏ మాత్రం ఆయుధాలను దింపనని ఖచ్చితముగా తెల్పిరి. ఇతడు ఖాలిద్, ఇతని పై నాకు ఎలాంటి నమ్మకం లేదని ప్రకటించెను. అల్లాహ్ ప్రమాణం!. ఆయుధాలు పడవేసిన తరువాత ఖైదీలుగా బంధించబడడం, ఖైదీలుగా పట్టుబడిన తరువాత తలలు నరకడం వంటివి నాకు ఇష్టం లేదు. అప్పుడు ఆయా తెగలకు చెందిన కొందరు వ్యక్తులు అతనిని పట్టుకొని ఓ జహద్! మా రక్తంను ప్రవహింపజేయాలని నీవు భావిస్తున్నావా?, నిజానికి యుద్దం ముగిసింది, ప్రజలు ఆయుధాలను విడిచి పెట్టినారు అని అతనికి నచ్చుజెప్పుతూ అతని నుండి ఆయుధాలను తీసుకొనిరి, ఆపై తమ ఆయుధాలనుకూడ వారు వదిలి వేసిరి. వారు ఆయుధాలను వదిలి పెట్టిన తరువాత హజ్రత్ ఖాలిద్ (రజి) వారిలో నుండి కొందరిని హతమార్చెను. మరి కొందరిని ఖైదీలుగా పట్టుకొనెను. మాలో ప్రతి ఒక్కరికి ఒక్కొక్క ఖైదీని పట్టుకొనుటకు అప్పగించెను. ఆ తదుపరి రోజు సైనికులందరితో మీ ఖైదీలను మీరు హతమార్చుమని ఆదేశించిరి. హజ్రత్ సాలిమ్ మౌలా అబూ హుజైఫా (రజి) మరల ఇలా తెల్పిరి. అల్లాహ్ ప్రమాణం! నేను నా ఖైదీలను హతమార్చను. నా తోటి వారు కూడ అలా చేయరు అని సమాధానమిచ్చిరి.


ఇబ్నే హష్షామ్ ఇలా పేర్కొనెను. వారిలో నుండి ఒక వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని జరిగిన వాస్తవంను వివరించెను. అందుకు హుజూర్ (స) ఖాలిద్ ఈ విధానమును ఏవరైనా వ్యతిరేకించారా? అని ప్రశ్నించిరి. ఇలా జరగడం ఆం హజ్రత్

సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇష్టం లేకుండెను. అందుకే హుజూర్ (స) ఎవరైన వ్యతిరేకించారా? అని ప్రశ్నించిరి. అందుకు ఆ వ్యక్తి అవును ఒకరు వ్యతిరేకించిరి. తెల్లటి రంగు, మధ్య ఎత్తు కల్గి ఉన్నటు వంటి ఒక వ్యక్తి వారి చర్యను అయిష్టపడెనని, అందుకు ఖాలిద్ వారిని మందలించగా వారు మౌనంను పాటించిరి అని సమాధానమిచ్చెను. మరల తెల్పుచూ అదే విధముగా మరోక పొడుగాటి వ్యక్తి కూడ హజ్రత్ ఖాలిద్ చర్యను వ్యతిరేకించగా హజ్రత్ ఖాలిద్ (రజి) వారిని దూషించెను. పైగా కొన్ని అసభ్యపదాలను కూడ ఉచ్చరించిరి. అని తెలిపెను. అప్పుడు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) ఓ రసూలుల్లాహ్! నేను ఆ ఇరువురిని గుర్తించాను, ఒకరు నా కుమారుడు అబ్దుల్లాహ్, మరొకరు హజ్రత్ సాలిమ్ మౌలా అబూ హుజైఫా (రజి) అని సమాధానమిచ్చిరి. ఇబ్నే ఇస్హాఖ్ ఇలా తెల్పిరి. ఈ సంభాషణల పరంపర తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ(రజి)ని పిలిపించి, వారి వద్దకు వెళ్ళి ఈ వ్యవహారము ఏమిటో చూడుము. ఇలా వారు ఎందుకు చేశారో తెలుసుకొనుము. మూర్ఖపు ఆచారములను తమ పాదాల క్రింద నలిపివేయుము. ఇవి పూర్తిగా మూర్ఖపు చర్యలు , ఇలాంటి వాటిని పూర్తిగా అంతం చేయాలి అని సూచించిరి. ఆ క్రమంలోనే హజ్రత్ అలీ (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన ధనమును తీసుకొని ఆయా తెగలవైపు వెళ్ళిరి. కేవలం హజ్రత్ అలీ (రజి)ను పంపడమే కాకుండా చాలా ధనమును కూడ ఇచ్చిరి. హుజూర్ (స) ఆయా తెగల వారిలో ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరిగిన వారందరికి పరిహారం చెల్లించుటకు ధనమును ఇచ్చి పంపిరి. పరిహారం ఎందుకు చెల్లించారనగా, తప్పుడు చర్యల వలన ఆయా తెగల వారికి ప్రాణ, ఆస్థి నష్టాలు జరిగినవి. అలా పరిహారం చెల్లించిన తరువాత కూడ హజ్రత్ అలీ (రజి) వద్ద మరి కొంత ధనము మిగిలిపోయినది. అప్పుడు హజ్రత్ అలీ(రజి) మీలో పరిహారం పొందని వారు ఎవరైన ఉన్నారా? అని అడిగి తెలుసుకొనిరి. అందుకు ఆయా తెగల వారు లేదు అని సమాధానమిచ్చిరి. న్యాయబద్దముగా అందరికి పరిహారం చెల్లించడం జరిగింది. ఎవరు మిగల లేదు. అప్పుడు హజ్రత్ అలీ (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ కోసం పంపిన ఈ మిగిలిన ధనమును కూడ నేను ముందు జాగ్రతగా మీకే అప్పగిస్తున్నాను అని తెల్పివారికి అప్పగించిరి. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గ్రహించిన విషయాన్ని మీరు గ్రహించలేరు. ఆ విధముగా హజ్రత్ అలీ (రజి) వారికి ఆ ధనమును పరిహారంగా చెల్లించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని, నేను ఈ విధముగా వ్యవహరించి వచ్చాను అని వివరించిరి. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు నీ బాధ్యతను చాలా చక్కగా నెరవేర్చినావని ప్రశంశించిరి. ఆ తరువాత వారు ఖిబ్లా వైపు తిరిగి మూడు సార్లు ఈ దుఆను పఠించిరి. అల్లాహుమ్మ ఇన్నీ అబ్రఉ ఇలైక మిమ్మా సనఅ ఖాలిదు ఇబ్నే వలీద్. అనగా ఓ అల్లాహ్ ! ఖాలిద్ బిన్ వలీద్ చేసిన దాని నుండి నేను పవిత్రతను కోరుకుంటున్నాను. (సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 557-558, బాబ్ మసైర్ ఖాలిద్ బిన్ వలీద్ బఅదల్ ఫతహ్ ఇలా బనీ జజీమా......దారే ఇబ్నే హజమ్ బెహ్రూత్ 2009)(సహి బుఖారి కితాబుల్ ముఘాజి,బాబ్ బఅస న్నబీయు సల్లల్లాహు అలైహి వసల్లం ఖాలిద్ బిన్ వలీద్ ఇలా బనీ జజీమా హదీస్ 4339)

ఇక్కడ చాలా పెద్ద పొరపాటు జరిగింది. తమవారు కూడ పొరపాటున ఏదేని తప్పు చేసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దాని నుండి కేవలం ప్రక్కకు తప్పుకోవడమే కాకుండా సహకరించుటకై వారికి పరిహారం చెల్లించి వారు మరల స్థిరపడుటకు తగిన ఏర్పాట్లు చేసిరి. ఎదుటివారు శత్రువులైనను, వారు ఆయుధాలు ఎత్తినను ఇలా జరగడంను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అయిష్టతను ప్రదర్శించిరి. ఇది హుజూర్ (స) న్యాయబద్ధమైన తీర్పు.

ఇబ్రాహీం బిన్ హంజలాహ తమ తండ్రితో ఇలా ఉల్లేఖించిరి. యమామ యుద్ధం రోజున హజ్రత్ సాలిమ్ మౌలా అబూ హుజైఫా (రజి)తో మీరు పతాకమును పట్టుకొనుము అని సూచించడం జరిగింది. అందుకు కొందరు వారి ప్రాణాలకు అపాయం జరుగునని, అందుకే మేము మరొకరికి పతాకమును పట్టుకొను బాధ్యతను అప్పగించెదమని ఆందోళనను వ్యక్తపర్చిరి. అప్పుడు హజ్రత్ సాలిమ్ (రజి) అలా జరిగినచో నేను చాలా బలహీన ఖుర్ఆన్ బోధనలను కల్గినవాడిని అనబడుదును. అనగా నాకు పవిత్ర ఖుర్ఆన్ బోధనల పట్ల చాలా అవహాగన కలదు. అట్టి అవగాహన ఉన్నప్పటికి నేను అందుకు అనుగుణముగా నడుచుకోనిచో నేను చాలా చెడ్డవాడిని అవుతాను. పైగా కేవలం నా ప్రాణ భయంతో పవిత్ర ఖుర్ఆన్ ఆదేశించిన ఒక పవిత్ర ఆదేశంను ఆచరించకుండా ఉన్నచో నాకు అంతటి పరిజ్ఞానం ఉండి ఏం లాభం?. మొత్తానికి యుద్ధంలో వారి కుడి చేయు తెగిపోయినప్పుడు వారు తమ ఎడమ చేతితో పతాకమును పట్టుకొనిరి. ఎడమ చేయి తెగిపోయినప్పుడు వారు(రజి) ఆ పతాకమును తమ మెడలో చెక్కుకొని వమా ముహమ్మదున్ ఇల్లా రసూలున్ .. (ఆలే ఇమ్రాన్: 145) మరియు వక అయ్యిన్ మిన్ నబియ్యిన్ ఖాతల మాఅఉ రిబ్బియూన కసీరున్ (ఆలే ఇమ్రాన్: 147) సూక్తులను పఠిస్తూ యుద్ధం చేసిరి. అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం అల్లాహ్ యొక్క ఒక సందేశహరుడు. ఎందరో ప్రవక్తలతో కలసి దైవజనులు యుద్దాలు చేశారు. హజ్రత్ సాలిమ్ (రజి) క్రిందపడిపోగానే తోటి వారితో అబూ హుజైఫాకు ఏమైంది అని ప్రశ్నించిరి. అందరు వారు (రజి) వీర మరణం పొందినారని సమాధానమిచ్చిరి. అదే విధముగా మరోక వ్యక్తిని గూర్చి వారు (రజి) అడిగి తెలుసుకోగా వారు కూడ వీర మరణం పొందినారని సమాధానం లభించింది. అప్పుడు హజ్రత్ సాలిమ్ (రజి) ఇట్లనిరి. నన్ను కూడ వారి ఇరువురి మధ్యలో సమాధి చేయుమని సూచించిరి. హజ్రత్ సాలిమ్ (రజి) వీర మరణం పొందిన తరువాత హజ్రత్ ఉమర్ (రజి) వారి ఆస్థిని హజ్రత్ సుబైత బిన్త్ యఅరు వద్దకు పంపిరి. వారే హజ్రత్ సాలిమ్ (రజి)కు స్వతంత్రమును కల్పించిరి. కాని వారు ఆ ఆస్థిని స్వీకరించకుండా నేను కేవలం వారిని (రజి) సాయిబా గా ప్రకటిస్తూ అనగా దైవ మార్గములో అంకితం చేస్తూ స్వతంత్రమును కల్పించానని సమాధానం ఇచ్చి పంపిరి. అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) వారి ఆస్థిని బైతుల్ మాల్లో జమా చేసిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 384, సాలిమ్ మౌలా అబి హుజైఫా (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

ముహమ్మద్ బిన్ సాబిత్ ఇలా ఉల్లేఖించిరి. యమామ యుద్ధములో






ముసల్మానులు చెల్లాచెదురైనప్పుడు హజ్రత్ సాలిమ్ (రజి) ముసల్మానులను ఉద్దేశించి ఇలా ప్రకటించిరి. మనం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా వ్యవహరించేవారము కాదు. అనగా పారిపోయేవారము కాదు. వారు తమ కోసం ఒక గుంటను త్రవ్వి అందులో నిలబడిరి. ఆ రోజున వారి వద్ద ముఅజిర్ల పతాకము ఉండెను. ఆ తరువాత వారు ఎంతో ధైర్యముగా పోరాడుతూ వీరమరణం పొందిరి. యమామ యుద్ధం హిజ్రి 12వ సంవత్సరములో జరిగింది, ఈ యుద్ధంలోనే పాల్గొని వారు (రజి) వీరమరణం పొందిరి. ఈ యుద్ధము హజ్రత్ అబూబకర్ (రజి) కాలంలో జరిగింది. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 64-65, సాలిమ్ మౌలా అబి హుజైఫా (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ సాలిమ్ (రజి) వీర మరణం పొందిన తరువాత ప్రజలు మనలో నుండి పవిత్ర ఖుర్ఆన్ నుండి నాలుగవ వంతు కనుమరుగైనదని మాట్లాడుకునేవారు. (అల్ ముస్తద్రికుల్ అలా సహీయైన్, సంపుటి 3, పుట 251-252, కితాబు మఅరుఫతు స్సహాబ బాబ్ జికర్ మనాకిబ్ సాలిమ్ మౌలా అబి హుజైఫా హదీస్ 5004, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

అనగా పవిత్ర ఖుర్ఆన్‌ను నేర్చుకొనుటకు ఏ నలుగురు అనుచరుల పేర్లను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్తావించినారో వారిలో ఒకరు వీరమరణం పొందిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ఇత్బాన్ బిన్ మాలిక్(రజి). వీరు ఖజ్రజ్ తెగ లోని బనూ సాలిమ్ బిన్ ఔఫ్ వర్గమునకు చెందినవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని, హజ్రత్ ఉమర్‌ను పరస్పరం సోదరులుగా చేసిరి. వీరు బదర్, ఉహద్ మరియు ఖందఖ్ యుద్ధములో పాల్గొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితములో వీరి చూపు పోయినది. వీరు హజ్రత్ ముఆవియా ప్రభుత్వ హయాంలో మృతి చెందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 415-416, ఇత్బాన్ బిన్ మాలిక్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరువాత హజ్రత్ ఇత్బాన్ బిన్ మాలిక్ (రజి) తమ మిత్రులతో కలసి హుజూర్ (స)ను తమ గృహములో బస చేయమని విన్నవించుకొనిరి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా ఒంటెను వదిలి పెట్టుము. ఈ సమయంలో అది దైవాదేశంతో నడుచుకొనునని తెల్పిరి. అనగా దేవుడు కోరుకున్న చోట నా ఒంటే స్వయముగా కూర్చొనును అని తెల్పిరి. (సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 228-229, ఎతారాజుల్ ఖబాయిలుల్ తబ్లీ నుజూలూ ఇందహా ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహ్రూత్ 2009)(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 267-268, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ(రజి))

హజ్రత్ ఉమర్ (రజి) ఇలా తెల్పిరి. నేను మరియు అన్సార్‌లలోని నా పొరుగు వారిలో ఒకరు బనూ ఉమయ్యా బిన్ జైద్ నగరంలో నివసించేవారము. (బనూ ఉమయ్యా బిన్ జైద్ నగరం పేరు) ఈ గ్రామాలు మదీనాకు సమీపంలో గల ఎత్తైన ప్రాంతాలలో ఉండేవి. మేము ఒకరి తరువాత ఒకరము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరేవారము. ఒకరోజు వారు వెళ్ళేవారు, మరొక రోజు నేను వెళ్ళేవాడిని, నేను వెళ్ళిన రోజు అవతరించిన దైవవాణిని నేను అతనికి అందించేవాడిని, అతడు కూడ నాకు అలాగే అందించే వాడు. ఈ క్రమంలోనే ఒకరోజు నా పొరుగు వారైన అన్సారి అనుచరుడు హుజూర్ (స) సన్నిధికి చేరుకొని తిరిగి వచ్చి నా తలుపును గట్టిగా కొట్టాడు. పైగా నేను ఇంట్లోనే ఉన్నానా? అని నా గురించి అడిగి తెలుసుకొనెను. అంతలో నేను భయంతో బయటికి వచ్చిరాగనే చాలా పెద్ద ప్రమాదం జరిగిందని నాకు సమాచారంను అందించెను. హజ్రత్ ఉమర్ (రజి) మరల ఇలా తెల్పిరి. ఈ విషయం విని నేను హఫ్సా(రజి) వద్దకు చేరుకోగా వారు రోదిస్తూ కనిపించిరి. అప్పుడు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీకు విడాకులు ఇచ్చారా? అని అడిగి తెలుసుకుంటిని. అందుకు నాకు ఎలాంటి సమాచారం లేదని హజ్రత్ హఫ్సా సమాధానమిచ్చిరి. ఆ తరువాత నేను నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని నిలబడిన స్థితిలోనే మీరు మీ భార్యలకు విడాకులు ఇచ్చారా? అని అడిగి తెలుసుకొనగా, హుజూర్ (స) లేదు అని సమాధానమిచ్చిరి. అప్పుడు నేను అల్లాహు అక్బర్ అని గట్టిగా పలికితిని. (సహి బుఖారి కితాబుల్ ఇల్మ్, బాబ్ తనావబు ఫిల్ ఇల్మ్ హదీస్ 89)

కొన్ని కథనాలలోఈ విషయంను గూర్చి చాలా వివరముగా మనకు సమాచారం లభిస్తుంది. చాలా పెద్ద కథనము ఇది. ఒక నెల వరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమను తాము ఒంటరిగా చేసుకొని కుటుంబము నుండి వేరుగా ఉండసాగిరి. కేవలం భార్యమణులతోనే గాకుండా అనుచరులతో కూడ దూరంగా ఉండేవారు. ఇందు మూలముగా బహుశా విడాకులు ఇచ్చి ఉంటారనే ఆలోచన వచ్చినది. ఏదో ఒక కారణం వలన అలా చేసి ఉండిరి. మొత్తానికి కారణం ఏదైన ఉండవచ్చును, కాని ఇది మాత్రం కారణం కాదు.

హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలి యుల్లాహ్ షా (రహ్మ)బుఖారి హదీసులన విశ్లేషిస్తూ ఈ విషయంను గూర్చి అనగా హజ్రత్ ఉమర్ (రజి) తెల్పినట్లుగా ఒక రోజు నేను వెళ్ళేవాడిని మరొక రోజు నా పొరుగు ఉన్నటు వంటి మిత్రుడు వెళ్ళేవారు అనే విషయంను గూర్చి ఇలా విశ్లేషించిరి. " ఒకవేళ ఎవరికైన పూర్తి జ్ఞానంను నేర్చుకొనుటకు సమయం దొరకనిచో వారు ఏ విధముగానైతే హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ ఇత్బాన్ బిన్ మాలిక్ అన్సారి (రజి)తో వంతులు నిర్ణయించుకొనిరో అదే విధముగా ఇతరులతో వంతులను నిర్ణయించు కోవచ్చును. ఈ కథనము ద్వారా అనుచరుల ఆసక్తి కూడ తెలుస్తుంది. అనచరులు తమ పనులను వీడి మూడు నుండి నాలుగు మైళ్ళ దూరం ప్రయాణం చేసి విద్యను నేర్చుకోవాలని ప్రయత్నించేవారు. "(సహి బుఖారి కితాబుల్ ఇల్మ్, బాబ్ తనావబ్ ఫిల్ ఇల్మి హదీస్ 89)

కాని అల్లామ అయిని బుఖారి విశ్లేషణ చేసిన ఉమ్దతుల్ ఖారిలో ఇలా పేర్కొనెను. హజ్రత్ ఉమర్ (రజి) పెరుగున ఉన్న మిత్రుని పేరు హజ్రత్ ఇత్బాన్ బిన్ మాలిక్ (రజి) అని చెప్పుకుంటారు. కాని వాస్తవానికి హజ్రత్ ఉమర్ (రజి) పొరుగు మిత్రులు ఔస్ బిన్ ఖౌలి (రజి) .(ఉమ్దతుల్ ఖారి సంపుటి 20, పుట 256, కితాబున్నిఖా బాబ్ వఅజతు ర్రిజాల్

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు."<br>(ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"**<br>**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

ఇబ్‌నత్ బ హోల్ జౌజహా హదీస్ 5191, దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

కాని హజ్రత్ ఉమర్ (రజి) తమ కథనములో స్వయముగా ఏ నామమును ప్రస్తావించిరో ఆ నామమే సరైనదిగా భావించెదము.

మరొక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ ఇత్బాన్ బిన్ మాలిక్ చూపు పోయినప్పుడు సామూహిక్ నమాజ్ విడిగా చదువుటకు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుమతి అడిగిరి. అందుకు హుజూర్ (స) నీకు అజాన్ వినిపించుచున్నదా? అని అడుగగా, అవునని హజ్రత్ ఇత్బాన్ సమాధానమిచ్చిరి. అందువలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అనుమతి ఇవ్వలేదు. ఇది చాలా ప్రముఖమైన హదీస్, అనేక సందర్భాలలో ఈ హదీస్‌ను ప్రస్తావిస్తూ ఉంటారు. కాని ఇందుకు తగిన కొంత విశ్లేషణ కూడ మనకు లభిస్తుంది. సహి బుఖారి కథనముతో తెలియునదేమనగా నబీ కరీం సల్లల్లాహు అలైహి తరువాత కాలంలో వారు నమాజ్ చదువుచున్న చోట సమామూహిక నమాజ్ చదువవలెననే నిబంధనతో వారికి స్వగృహములోనే నమాజ్ చదువుకోవచ్చునని అనుమతిచ్చిరి. ముందుగా అనుమతి నివ్వకున్నను తరువాత కాలంలో అనుమతినిచ్చిరి. మరల బుఖారి కథనము ద్వారా తెలియునదేమనగా హజ్రత్ ఇత్బాన్ బిన్ మాలిక్(రజి) తమ తెగ వారికి నమాజ్ చదువించేవారు. వారు (రజి) గ్రుడ్డివారు. వారు ఈ విధముగా మనవి చేసుకొనిరి. ఓ రసూలుల్లాహ్ ! మార్గమంతయు చీకటిమయముగా మరియు బురదగా ఉంటుంది. అధికముగా వర్షం కురుస్తుంటుంది. చీకటి బాగా ఉంటుంది. క్రింది లోయలో నీరు నిలచి ఉంటుంది. నేను గ్రుడ్డి వాడిని. కావున ఓ రసూలుల్లాహ్! మీరు ఒక్కసారి మా గృహములో నమాజ్ చదువించండి, ఆ ప్రాంతాన్ని నేను నమాజ్ సెంటర్‌గా మార్చుకుంటాను. మరొక రోజు హుజూర్ సన్నిధికి చేరుకొని ఓ రసూలుల్లాహ్! నేను ఇక్కడికి చేరుకోవటానికి చాలా ఇబ్బంది ఎదురవుచున్నది. కావున మీరు ఒకసారి మా ఇంటికి రండి, నేను ఒక భాగాన్ని నమాజ్ సెంటర్‌గా నిర్ణయించాను. కావున మీరు అక్కడ మాకు నమాజ్ చదువించండి అని విన్నవించుకొనిరి. అందుకు ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారింటికి వెళ్లి నేను ఎక్కడ నమాజ్ చదువించాలని నీవు కోరుకుంటున్నావని అడిగి తెలుసుకొనగా, వారు తమ ఇంటిలో ఒక భాగంను చూపిరి. ఆ చోట రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదివించిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 415, ఇత్బాన్ బిన్ మాలిక్ (రజి), దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (సహి బుఖారి కితాబుల్ అజాన్, బాబ్ అర్రుక్సతు ఫి మతరియ్యు.... హదీస్ 667)

కావున ఏదేని ప్రత్యేక పరిస్థితులలో ఇంట్లో నమాజ్ సల్పుటకు అనుమతి అభించినచో ఇతర కథనాలతో తెలియునదేమనగా వారు (స) అక్కడ కూడ ప్రజలను ప్రోగుచేసి సామూహికముగా నమాజ్ చదువించేవారు. ఎందుకనగా వాతవరణం అనుకూలముగా లేకపోవడం, రహదారులలో ఆటంకాలు ఉండడం వలన ప్రజలు మస్జిద్ వరకు చేరుకునేవారు కాదు. అంతేగాని ఎలాంటి సాకులు ఉండేవి కావు. ఒకవేళ తరువాత వారి(రజి) అనుమతి లభించినతో అందుకు కారణం వారి ఇంట్లో ఒక భాగమును నమాజ్ సల్పుటకు కేటాయించిరి. కావున ఈ విషయమునే వివరిస్తూ హజ్రత్ సయ్యద్ వలి ఉల్లా షా (రజి) సహి బుఖారి కితాబుల్ అజాన్‌లో బాబ్ రుక్సతు ఫిల్ మతరి వల్ ఇల్లతి, అన్ యుసల్లి ఫి రహలిహి అనగా వర్షం లేదా మరేదైన కారణం వలన తమ తమ గృహాలలో నమాజ్ సల్పుటకై అనుమతితో కూడిన ఒక భాగంను ఏర్పాటు చేసిరి. ఈ భాగమును విశ్లేషిస్తూ ఇమాం గారు (అనగా ఇమాం బుఖారి గారు) అనుమతికి ఎలాంటి కారణాలు చూపినారనగా, సామూహిక రహిత నమాజ్ సల్పుటకు అనుమతి ఇవ్వకూడదు. అయినా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఇంట్లో ఒంటరిగా నమాజ్ సల్పుటకు అనుమతి నివ్వలేదు. వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలలో సౌలభ్యాన్ని ఎంచుకొనెవారు. ధార్మిక విషయంలో ఎక్కడైతే సౌలభ్యం లభిస్తుందో అక్కడ సౌలభ్యంను కల్పించేవారు. కాని నమాజ్ విషయంలో మాత్రం హుజూర్ (స) ఒంటరిగా సల్పుటకు అనుమతి నివ్వలేదు. కేవలం సాముహికముగా నమాజ్ సలుపవలెనని సూచిస్తూ అనుమతి నిచ్చిరి.

మరల వారిట్లు వ్రాసిరి. హజ్రత్ ఇత్బాన్ (రజి) గ్రుడ్డివారు. మార్గమధ్యలో మురికి కాలువలు ఉండేవి. కొన్ని కథనాల ద్వారా తెలియునదేమనగా వారు (రజి) ఇంట్లో నమాజ్ సల్పుటకు అనుమతిని కోరిరి. అందుకు హుజూర్ (స) వారికి సాముహికముగా నమాజ్ సల్పు నిబంధనతో అనుమతి నిచ్చినిరి. సామూహికముగా నమాజ్ సల్పుచున్నచో అనుమతి లభించునని తెల్పిరి. మరల వారు (రజి) ఇలా తెల్పిరి. ఒకవేళ నమాజ్‌ను ఒంటరిగా సల్పుటకు అనుమతి ఉన్నచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నా మనవిని స్వీకరించి నాకు ఒంటరిగా ఇంట్లో నమాజ్ చేసుకొనుటకు అనుమతి నిచ్చేవారు. (సహి బుఖారి, సంపుటి 2, పుట 66, కితాబుల్ అజాన్, ..........హదీస్ 667)

కావున ఈ విషయమును సదా గుర్తుంచుకోగలరు. ఇక్కడ కూడ దూరము ఎక్కువ యున్నచో, ఇక్కడికి రావడానికి సమయము లేకున్నచో అహ్మదీయులు తమ తమ గుహములలో నమాజ్ కేంద్రములను ఏర్పాటు చేసుకొని అక్కడ నమాజ్ బాజమాఅత్ చదవలగరు. ఈ ఆదేశములను పాటించుటకు అల్లాహ్ తఆలా అందరిని అనుగ్రహించుగాక!(ఆమీన్).

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను మృతి చెందిన కొందరి గురించి ప్రస్తావింతును. మొదటి వారు గౌ॥ గులాం ముస్తఫా ఈవాన్ రబ్బా గారు. 1 మార్చి తేదీన 78 సం॥ల వయసులో మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు జన్మతా అహ్మదీయులు. వీరి వంశములో అహ్మదియ్యద్ వీరి తాత (తండ్రి తరపున) దీవాన్ బఖ్ష్ గారిచే వచ్చినది. వీరు ఐదు పూట నమాజ్ చదివేవారు. తహజ్జుద్ నమాజ్ క్రమం తప్పకుండా చదివేవారు. చాలా నిష్ఠాపరులు. సహాయకారి, మృదువుగా కలిసి మెలిసి వుండేవారు. నిరాడంబర స్వభావికులు. చాలా దుఆలు చేసేవారు. అతిథి మర్యాదలు చేసేవారు. బంధువులతో కలిసి మెలిసి వుండేవారు. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చేవారు. చాలా వినమ్రులు. జమాఅత్ వ్యవస్థతో పాటు ఖిలాఫత్‌ను చాలా అభిమానించేవారు. అల్లాహ్ తఆలా వీరి స్థాయి అంతస్థులను పెంచుగాక!

రెండవ వారు గౌ॥ అమతుల్ హై గారు. వీరు ముహమ్మద్ నవాజ్ కాల్‌గఢీ గారి సతీమణి. 1 మార్చి తేదీన మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون. ఇంకా వారు రెండు సంసవత్సరముల వయసులోనే వున్నప్పుడు వీరి తండ్రి మృతి చెందిరి. వీరి పెద్ద నాన్న ముహమ్మద్ ఇబ్రాహీమ్ గారు వీరిని పోషించిరి. మృతురాలు జన్మతా అహ్మదీయులు. వీరి వంశములో అహ్మదియ్యత్ 1903 సం॥లోనే ప్రవేశించెను. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేసిరి. వీరికి ఆరుగురు కుమార్తెలు ఐదుగురు కుమారులను అల్లాహ్ తఆలా ప్రసాదించెను. వీరి కుమారుడు హాఫిజ్ మహ్‌మూద్ గారిట్లు తెలిపిరి. మా తల్లి దండ్రులు జమాఅత్ సేవకు వీరు జీవింతాంతం ప్రాధాన్యతనిచ్చిరి. మాకు జమాఅత్ వ్యవస్థ, ఖిలాఫతె అహ్మదియ్యతో సంబంధము కలిగి వుండాలని ఆదేశించిరి. నమాజ్ బా జమాఅత్‌నకు బద్దులుగా చేసిరి. ప్రతి త్యాగమునకు వారు సిద్ధముగా యుండేవారు. అల్లాహ్ తఆలా వీరి స్థాయి అంతస్థులను పెంచుగాక, వీరిని కరుణించుగాక! వీరి సంతానము, కుమారులు కూడ వీరి పుణ్యములను కొనసాగించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌తోనే ముస్లిముల ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును

وَاعۡتَصِمُوۡا بِحَبۡلِ اللّٰہِ جَمِیۡعًا وَّلَا تَفَرَّقُوۡا وَاذۡکُرُوۡا نِعۡمَتَ اللّٰہِ عَلَیۡکُمۡ اِذۡ کُنۡتُمۡ اَعۡدَآءً فَاَلَّفَ بَیۡنَ قُلُوۡبِکُمۡ فَاَصۡبَحۡتُمۡ بِنِعۡمَتِہٖۤ اِخۡوَانًا

(ఆలె ఇమ్రాన్:104) అనగా మీరందరు కలిసికట్టుగా అల్లాహ్ సూత్రమును పట్టుకొనుము. మీలో మీకు విభేదములుండరాదు. అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును జ్ఞాపకమందుంచుకొనుము. మీరు పరస్పరము శత్రువులగానున్నప్పుడు అతడు మీ హృదయములను ప్రేమతో ఏకమొనర్చెను.

గౌ॥ శ్రోతలారా! ఈ పవిత్ర సూక్తిలో ముస్లిం సమాజ ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన కొరకు అనుభవ పూరిత ఒక సూత్రమును అల్లాహ్ తఆలా తెలిపెను. అనగా మీరు ఏకము కాదలచినచో, మీరు పరస్పర విభేదములు, కలహములను విడిచి వర్గ పోరుతో మోక్షము పొందదలచినచో, మీరు స్వయముగా కూడ సుఖశాంతులతో యుంటూ ప్రపంచములో శాంతి, సంధికి నాయకులు కాదలచినచో దీనికి ఒక్కటే మార్గము గలదు. అదేమనగా మీరు అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకొనుము. ఇదే మిమ్ములను విభేదము, కలహము నుండి రక్షించును. మీ హృదయముల నుండి కోపము, అసూయ, పరస్పర శత్రుత్వ భావములను తొలగించి మీ హృదయములలో ఆప్యాయత, అనురాగ భావమును ఏర్పరచి మిమ్ములను సోదరులుగా మార్చివేయు మార్గము ఇదొక్కటే. తద్వారా మీ ఐక్యత కొనసాగును. మీలో జాతీయ, సామాజిక ఐక్యత ఏర్పడును. ఈ ఐక్యతయే ఏకైక సమాజము, ప్రపంచ శాంతి స్థాపనకు ఆధారమగును.

శ్రోతలారా! అల్లాహ్ సూత్రమనగా పవిత్ర ఖుర్ఆన్ ఇస్లాం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత, విశ్వాసుల సమూహమును అనుసరించుట అని పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషకులు వెల్లడించినారు. కాని ఈ విషయములన్నిటితో పాటు వాస్తవానికి ప్రవక్తృత్వము, ఖిలాఫత్ ఉనికియే అల్లాహ్ సూత్రము. ఎందుకనగా ప్రవక్తృత్వము లేనిదే అల్లాహ్ శాసనము, దాని విధేయత సాధ్యము కాదు. విశ్వాసుల సమూహమును కూడ అనుసరించరాదు. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ప్రవక్తృత్వ విధానముతో ఏర్పాటైన ఖిలాఫతే అల్లాహ్ సూత్రము. దాని ద్వారనే సమాజ ఐక్యత ముడిపడియున్నది.

హజ్రత్ అబూదర్ద రజియల్లాహు అన్హు ఇట్లు ఉల్లేఖించిరి.

"اِقْتَدُوْا بِالَّذَیْنِ مِنْ بَعْدِیْ اَبِیْ بَکْرٍ وَعُمَرَ فَاِنَّھُمَا حَبْلُ اللّٰہِ الْمَمْدُوْدُ فَمَنْ تَمَسَّکَ بِالْعُرْوَۃِ الْوُثْقٰی الَّتِیْ لَا انْفِصَامَ لَھَا"

(తఫ్సీర్ అద్దుర్రుల్ మన్సూర్ భాగము 1 పుట 584 ముద్రణ దారుల్ కుతుబుల్ ఇల్మియ్యా బేరూత్)

అనగా నా తరువాత అబూబకర్ రజి, ఉమర్ రజిను అనుసరించుము. ఎందుకనగా వీరిద్దరు అల్లాహ్ పొడుగాటి త్రాళ్లు. వీరిద్దరిని అనుసరించిన వారు ఎన్నడు విరగని కడియంను పట్టుకున్నట్లే.

దీనితో స్పష్టమైనదేమనగా ప్రవక్తృత్వము తరువాత ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ పరంపర ద్వారనే ముస్లిముల ఐక్యత, మానవ జాతి కొరకు ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును.

ఇదొక చరిత్రాత్మక వాస్తవికత. అనగా మానవజాతికే మచ్చ తెచ్చిన అవిశ్వాసము, దుర్మార్గము అధర్మము, మార్గభ్రష్టత్వము, హింస, దౌర్జన్యము తీవ్ర స్థాయికి చేరిన సమయములో అల్లాహ్ తఆలా క్రీ.శ. 610లో అరబ్‌లోని మహా నగరము మక్కాలో హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఇస్లాంను ప్రారంభించెను. అరబ్ జాతి మూర్ఖ, పశువుల లక్షణములు గల, సద్గుణములు లేమితనము, అన్ని రకాల దుష్ప్రవర్తనలు, నిర్లజ్జతపై గర్వము పడేవారు. అహంకారము, తిరుగుబాటు స్వభావము కలిగిన జాతిగా యుండెను. వారి బానిసత్వమును అవలంభించి, అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకున్నారు. కనుక వారి పరిస్థితి పూర్తిగా మారిపోయినది. వారు మూర్ఖుల నుండి మానవులు, మానవుల నుండి సత్ప్రవర్తనలు గల మానవులు, సత్ప్రవర్తనలు గల మానవుల నుండి దైవము గల వారిగా దైవము గల వారి నుండి దైవ స్వరూపులుగా మారిరి.

ఒకరు మరొకరి రక్త పిశాచులుగా యున్నవారు రక్త సంబంధములు కూడ తెల్లబడేలా పరస్పరం సోదరులుగా మారి పోయిరి. చిందర వందరమైన, అహంకారము గల జాతి శీశమును కరిగించిన గట్టిన గోడ వలె ఏకమైరి. అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు సయ్యిద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గొప్పగా ఇట్లనిరి.

کہتے ہیں یورپ کے ناداں یہ نبی کامل نہیں     وحشیوں میں دیں کو پھیلانا یہ کیا مشکل تھا کار
پر بنانا آدمی وحشی کو ہے اک معجزہ     معنیٔ راز نبوّت ہے اسی سے آشکار

ఇంకను ఇట్లనిరి.

"అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటన జరిగింది. వందల, వేల సంఖ్యలో మృతులు తిరిగి కొన్ని రోజులలోనే పునర్జీవితులైనారు. తరతరాల నుంచి అవినీతి పరులైన వారికి దివ్యమైన రూపం లభించింది. అంధులు తిరిగి చూడగలిగినారు. మూగవారి నాలుకల నుంచి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంత వరకు ఏ కన్నూ చూడలేదు. ఏ చెవి వినలేదు. ఈ విచిత్రం మీకు తెలుసునా? ఇదంతా కటిక చీకటిలో ఒకడు చేసిన ప్రార్థనల వల్ల జరిగింది. అతడు సంపూర్ణముగా దేవుని ధ్యానంలో నిమగ్నుడై ప్రపంచంలో ఒక మహా విప్లవాన్ని తెచ్చి, ఒక నిరక్షరుడు, నిస్సహాయుడు అయిన వ్యక్తికి ఈ అద్భుత చర్య అసాధ్యమైనను అతడు దీన్ని సాధించినాడు."

(బరకాతుద్దుఆ – రూహాని ఖజాయిన్ సంపుటి 6 పుట 10,11)

మొదటి కాలపు గౌ॥ అనుచరులలో ప్రపూర్ణ జీవనుడు, స్వయంభువు, సర్వస్థితి కారణుడు ఏకైక అల్లాహ్ పట్ల సజీవ విశ్వాసము, నమ్మక నిధి కలిగియుండుటయే వారి ఆచరణ శక్తి రహస్యము. వారి విజయము, సఫలమునకు అసలు కారణము వారి ధార్మిక, ప్రవర్తన, ఆధ్యాత్మిక గొప్పతనమే. అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకోవడమే అన్నిటి కంటే గొప్ప విషయము.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారమే ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌నే ముస్లిములు ఆశ్రయించిరి. అప్పటి అతి ధృఢమైన ప్రభుత్వములైన ఈరాన్, రోమ్‌ను జయించినటువంటి ఐక్యత వారిలో ఏర్పడినది. ఖులఫాల పేరు వినగానే ఖైసర్, కిస్రాల వెన్నులో కూడ వణుకు పుట్టేది. వారి ఆదేశములను తూచ పాటించడం తమ కర్తవ్యముగా భావించేవారు. కాని కాలము గడుస్తున్న కొద్దీ ముస్లిములు తమ ఈ విశిష్టతలను వీడసాగినారు. ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌ను అంతమొందించినప్పుడు వారిలో బాహ్యాంతర క్షీణత మొదలైనది. ఖిలాఫతె రాషిదహ్‌లోని మూడవ ఖలీఫా హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అమరత్వము తరువాత ముస్లిం సమాజములో ప్రారంభమైన కుట్రల పరంపర తరువాతి ఐదు సంవత్సరములలో జరిగిన యుద్ధములు, రక్తపాతము వలన ఖిలావత్‌ను అంతమొందించినది. ఇస్లాం ప్రపంచము ఎంతటి విభేదమునకు గురైనదనగా ముస్లిం సమాజము వర్గముల రూపంలో ముక్కలైనది. వారి విశ్వాసములు, అభిప్రాయములు కూడ మారిపోయినవి. రక్తపాతము, పరస్పర ద్వేషముల బాధాకరమైన పరంపర మొదలై నేటి వరకు తగ్గే సూచన లేదు. ఇటువంటి గాఢాంధాకార కాలము గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిరి. దానిని హుజైఫ

రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి.

అనువాదము: "ప్రవక్తృత్వము అల్లాహ్ కోరినంత కాలము వరకు మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫతె (రాషిదహ్) ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం కఠినమైన రాజరికము ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం క్రూరమైన రాజరికము ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. ఆ తరువాత ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడును. ఆ తరువాత వారు మౌనము వహించిరి".

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5 పుట 404)

అనగా ముహమ్మదీయ సమాజములో ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడు ఖిలాఫత్ రెండు కాలముల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తనందించిరి. వాటి మధ్య కాలములో ప్రాపంచిక రాజరికము ఏర్పడును. మొదటి కాలపు ఖిలాఫత్ హజ్రత్ అబూబకర్ రజి ద్వారా ఏర్పడినది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో భవిష్యవాణి الخلافة ثلاثون سنةً (మిష్కాత్:436) అనగా ఖిలాఫత్ 30 సంవత్సరములు నడుచును ప్రకారము 30 సంవత్సరముల తరువాత హిజ్రి 40వ సం॥లో హజ్రత్ అలి కరముల్లాహ్ వజ్‌హహు అమరత్వముతో ఈ ఖిలాఫతె రాషిదహ్ ముగిసినది. అనంతరం హిజ్రి 41వ సం॥ నుండి హజ్రత్ అమీర్ ముఆవియా రజి ద్వారా బనూ ఉమయ్యహ్ ప్రభుత్వము ఏర్పడినది. అనంతరం హిజ్రి 132 సం॥లో మర్వాన్ సాని తరువాత అబుల్ అబ్బాస్ అబ్దుల్లాహ్ బిన్ సఫాహ్ ద్వారా బనూ అబ్బాస్ ప్రభుత్వము ఏర్పడినది. దీని పరంపర హిజ్రి 656 సం॥ వరకు కొనసాగి అల్‌ముతసిమ్ బిల్లాహ్ హయాంలో ముగిసినది. ఈ విధముగా ఖిలాఫత్ రాజరికములో మారి క్రూర, కఠిన ప్రభుత్వముల ఒక సుదీర్ఘ, ఇబ్బందులతో కూడిన కాలమునుగడుపుచు ముహమ్మదీయ సమాజము ఈ చివరి కాలమునకు చేరినది. ఇందులో అల్లాహ్ తఆలా తన ప్రత్యేక నిర్ణయము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ అలైహిస్సలాంను పంపి మరొక్కసారి ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ పరంపరను హజ్రత్ ఇమామ్ మహ్ది అలైహిస్సలాం మరణము తరువాత క్రీ.శ. 1908 లో స్థాపించెను. ఈ క్రమంలో ఏప్రిల్ 2003 సం॥ నుండి అహ్మదియ్య జమాఅత్ ఐదవ ఉత్తరాధికారి సయ్యిద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారున్నారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మౌనముతో ముహమ్మదీయ సమాజములో ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ ఈ ద్వితీయ కాలము శాశ్వతమైనదని సంజ్ఞ చేసినట్లు మా విశ్వాసము. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ తమ రచన అల్ వసియ్యత్ పుట 7 లో ఇది శాశ్వతమైనదని శుభవార్తనిచ్చుచు ఇట్లనిరి.

"కనుక ఓ చిరంజీవులారా! అల్లాహ్ పద్ధతి ఆది నుండి కొనసాగుచున్నదేనగా అల్లాహ్ తఆలా రెండు పద్ధతులను చూపుచున్నాడు. తద్వారా వ్యతిరేకుల రెండు సంతోషములను తిరస్కరించి చూపును. ఇప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రాచీన పద్ధతిని వీడుట సాధ్యము కాదు. కనుక నేను మీకు తెలిపిన ఈ విషయము వలన బాధ పడకుము. మీ హృదయములు ఆందోళన చెందకూడదు. ఎందుకనగా మీరు ద్వితీయ నిర్ణయమును దర్శించుట కూడ తప్పనిసరి. దాని రాక మీ కొరకు మంచిదే. ఎందుకనగా అది శాశ్వతమైనది. దాని పరంపర ప్రళయ దినము వరకు అంతము కాదు. నేను వెళ్లిపోనిదే ఆ ద్వితీయ సాంప్రదాయము రాలేదు. కాని నేను వెళ్లిపోయిన తరువాత అల్లాహ్ తఆలా ఆ ద్వితీయ సాంప్రదాయమును మీ కరకు తీసుకొచ్చును. అది సదా మీతోనే యుండును".

శ్రోతలారా! పవిత్ర ఖుర్ఆన్‌లోని నూర్ అధ్యాయపు ప్రవక్తృత్వ సూక్తిలోని దైవ వాగ్దానము, చివరి కాలములో ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ మరల ఏర్పాటు గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశము మేరకు నేటి కాలములో ముస్లిం సమాజ ఐక్యత, కేంద్రీకము ఈ గొప్ప బహుమానముతోనే ముడిపడియున్న విషయము విధితమే. ఖిలాఫత్ వ్యవస్థ ఏర్పాటు, ధృఢత్వము తప్ప మరే ఇతర ప్రాపంచిక ఉద్యమము, ఉపాయము ముస్లిముల ప్రస్తుత క్షీణత, దుర్భర స్థితి, విభేదము, విచ్చలవిడితనమును దూరము చేయుటలో, ఇస్లాం వైభవము, విజయమును నిరూపించుటలో సఫలము కాజాలదు. ఇటువంటి కాలము గురించే భవిష్యవాణి రూపంలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపదేశము గలదు. దానిని హజ్రత్ హుజైఫ రజి ఉల్లేఖించినారు. ముస్లిముల క్షీణతను ప్రస్తావించుచు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

"పీడనముతో కూడిన సంధి కాలము వచ్చును. జమాఅత్ వర్గములకు గురి అగును. అప్పుడు మహా వైభవోపేతుడైన అల్లాహ్ ఖలీఫా అప్పుడు భూమిపై యుండి, నిన్ను వీపుపై కొట్టి, నీ ధనము తీసుకున్నను నీవు అతని మాట విని అతని పట్ల విధేయత వహించుము, ఎవరు లేకున్నచో వృక్షపు మొదలు పట్టుకొని యుంటూ మృతి చెందుము. (శాశ్వతముగా అందరితో విడిపొమ్ము)".

(ముస్తద్‌రక్ ఇమామ్ హాకిమ్ కితాబుల్ ఫితన్ అల్‌మలామిమ్ భాగము 4 పుట 432, 433)

ఇంకను ఇట్లనిరి.

فان رأيت يومئذ خليفة الله فى الأرض فالزمه وان نُهك جِسمُك وأُخذ مالُك

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5 పుట 3,4)

అనగా ఇటువంటి విభేదము, క్షీణత సమయమున నీవు భూమిపై అల్లాహ్ ఖలీఫాను చూచినచో నీ శరీరము పీక్కున్నా, నీ ధనము లాక్కున్నా అతనితో గట్టి సంబంధము ఏర్పరచుకొనుము. అనగా ప్రాణ, ధన త్యాగము సమర్పించుచు ఆ దైవ వరమును గౌరవించుచు దానితో ముడియుండుము".

శ్రోతాలారా! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులు ఒక గొప్ప భవిష్యవాణి కలిగియున్నవి. నేటి ఇస్లాం ప్రపంచ ఆందోళన, అశాంతి, వర్గ పోరు, పరస్పర రక్తపాతమును సూచించుచున్నవి. దీని ఏకైక చికిత్స ప్రవక్తృత్వ విధానములో ఏర్పడు ఖిలాఫత్‌తో


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

కలిసియుండుటయే అని నిర్ణయించిరి. ఈ ఉద్దేశము కొరకే ముస్లిం ఉలమాలు, పండితులు, మేధావులు కూడ పదే పదే ముస్లిములకు ఈ విషయమును సూచించుచు వచ్చినారు.

ఇస్లాం మేధావి మౌలానా అబ్దుల్ మాజిద్ దరియాబాది ఇట్లు వ్యాఖ్యానించిరి.

"ఇంత విభేదము, వర్గ పోరు ఏర్పడినను ఇరాక్ ముఖము ఎటున్నది, సీరియా ముఖము ఎటున్నదో, ఈజిప్టు ఎటు, హిజాజ్ ఎటు, యమన్ గమ్యం ఏది, లిబనాన్‌ది ఏదో ఎవరికి ఆలోచన కలగడం లేదు. ఒక్క ఖిలాఫతె ఇస్లామియ నేడు యుండినచో ఇంత చిన్న చిన్న ముక్కలలో ముస్లిం రాజ్యమెందుకు విడిపోయేది. ఖిలాఫత్ రద్దు శిక్షణను తుర్కీ, ఇతర పాలకులు నేటి వరకు అనుభవించుచున్నారు. ఖిలాఫత్‌ను వీడి చిన్న చిన్న జాతుల ఏ రాగమును షైతాన్ ఊదినదో దానిని తమ ఆలోచనల నుండి తొలగించడం లేక పోతున్నారు". (అఖ్బార్ సిద్ధి జదీద్ లఖ్నో క్రీ.శ. 1 మార్చి 19874)

మౌలానా సయ్యద్ అబుల్‌హసన్ అలి నద్వీ "15వ శతాబ్దిలో ఇస్లాం ప్రపంచ పది సూత్రముల కార్యక్రమము" శీర్షికన ఇట్లు వ్రాసినారు.

"ఏ ముస్లిం ఖిలాఫత్ అనివార్య సంస్థ, పవిత్ర వ్యవస్థను స్థాపించాలని ముస్లిములు ఆదేశించబడిరో దానినే నేడు వారు కోల్పోయినారు. దానిని పోగొట్టుకొనిన నష్టపరిహారమును విభిన్న రకాలుగా వారు చెల్లించుచున్నారు". (అఖ్బార్ తామీరె హయాత్ లఖ్నో క్రీ.శ. 25 అగస్టు 1988)

అహ్లె సున్నత్ వల్ జమాఅత్ అధికారిక పత్రిక "జిద్దో జహద్" లాహోర్ డిసంబర్ 1960 తేదీన ఇట్లు అభిప్రాయపడెను. "ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ పరంపరను ముగించి ముస్లిములు తమ స్వార్థము కొరకు తమ పై అన్నిటికంటే పెద్ద దౌర్జన్యము చేసుకున్నారు. వెళ్లి గడ్డి తిని తమ కడుపు నింపుకొమ్మని ముస్లిం సమాజమును గొర్రెల వలె అరణ్యములోకి నెట్టినారు. ముస్లిములు విడిపోకుండా వారిని ఒక కేంద్రముపై కూడబెట్టే, ఒక లక్ష్యము నియమించి వారి సంస్థాపరమైన శక్తిని రక్షించేందుకు ఖిలాఫత్ ఏకైక మార్గముగా యుండెను".

"తన్జీమ్ అహ్లె హదీస్" వారపత్రిక లాహోర్ సంపాదకులు ఇట్లు వ్రాసిరి.

"జీవితములోని ఈ చివరి క్షణాలలో కడూ ఒక్క సారి ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ దృశ్యమును చూచినచో ముస్లిం సమాజ అదృష్టము చక్కదిద్దే అవకాశము రావచ్చును. కలత చెందిన అల్లాహ్ మరల రాజీ పడవచ్చును. సుడిగుండములో చిక్కుకున్న ముస్లిం సమాజ ఈ పడవ బహుశ దాని పిడికిలి నుండి బయట పడి సురక్షిత ఒడ్డుకు చేరవచ్చును. లేనిచో ప్రపంచములోని ప్రతి అధికారమునకు సానుకూలంగా ప్రయత్నించినారు, కాని ఇస్లాం విజయము, పవిత్ర ఖుర్ఆన్ అధికారము కొరకు ఏమి చేసినారని అడుగును"

(తన్జీమ్ అహ్లె హదీస్" వారపత్రిక లాహోర్ 12 సెప్టెంబర్ 1969)

"ఇస్లామిక్ దావా సెంటర్" ఇట్లు వ్రాసెను.

"ముస్లిములు నేడు అన్ని విధాలా అవిశ్వాసుల అధీనములో యున్నారు. యుగొస్లావియాలో ముస్లిములు బహిరంగంగా హతమవడం లేదా ఇథోపియా, సోమాలియాలో కరువు, పాకిస్తాన్‌లో బహిరంగ రక్తపాతం లేదా కశ్మీర్ సమస్యలు కావచ్చును. ... నలు వైపులుగా ముస్లిములు నేడు ఆపదలో యున్నారు. ఈ సమస్యలన్నిటికి ఒక్కటే పరిష్కారము గలదు. అదే ఖిలాఫత్ స్థాపన. ఖిలాఫత్ స్థాపన, వారికి ఒక్క ఖలీఫా నియమితుడగుట ప్రపంచవ్యాప్త ముస్లిములందరి బాధ్యత. దానిని వీడుటను గొప్ప వైభవోపేతుడైన అల్లాహ్ నిషేధించెను. ఇది ఎటువంటి బాధ్యతనగా ఒక ముస్లిం ఇష్టము, అయిష్టముతో దీనికి సంబంధము లేదు. ఈ బాధ్యతను పూర్తి చేయుటలో నిర్లక్ష్యము, సోమరితనము, అశ్రద్ధ పనికిరాదు. అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌కు ఎంత ప్రాధాన్యత ఇచ్చెననగా ఇందులో నిర్లక్ష్యము వలన అల్లాహ్ కఠినమైన శిక్ష విధించును". (నిదాయె ఖిలాఫత్ 29 సెప్టెంబర్-12 అక్టోబర్ 1992)

గౌ॥ శ్రో॥ ముస్లిం ఉలమాలు, మేధావులు ఖిలాఫత్ కోరిక వరకే పరిమితం కాక ఏదో ఒక రకంగా ముస్లిం సమాజములో ఐక్యత ఏర్పడాలని శత విధాలా ప్రయత్నములు చేసినారు. కాని అసఫలము, పరాజయము వారికి ఎదురైనది. వారి ప్రయత్నముల నిరాశ కలిగించిన ఫలితముల గురించి అల్లామా సయ్యద్ సులేమాన్ నద్వీ సమాజ ఐక్యతపై అనుభవాలను ప్రస్తావించుచు ఇట్లు వ్రాసిరి. "ముస్లిముల రాజకీయ విభేదము ఇప్పుడు దాగియున్న విషయము కాదు. మనము గతములో ముస్లిం లీగ్‌ను ఏర్పాటు చేసినాము. ఆ తరువాత ఖిలాఫత్‌ను ఏర్పాటు చేసినాము. మరల జమ్ఇయ్యత్‌ను నెలకొట్టినాము. అనంతరం ముస్లిం కాన్ఫరెన్స్‌ను స్థాపించినాము. ఆ తరువాత ఇహ్రార్ మైదానములోకి వచ్చినది. వారిలోని ప్రతి ఒక్కరు ముస్లిముల రాజకీయ ప్రతినిధిగా ప్రకటించుకున్నారు. ప్రతి ఒక్కరు జాతి మొత్తానికి వ్యాఖ్యాతగా ప్రకటించుకొనెను. ఇటువంటి స్థితిలో ఇప్పటి వరకు ముస్లిముల ఏ కార్యక్రమము కూడ ఆచరణకు నోచుకోలేదు, ఇక ముందు కూడ నోచుకోదు. ముస్లిములకు సంస్కరణ ఆహ్వానము ఇచ్చే ముందు ఈ చిక్కుముడులను ఓడించడం, విఫలం చేయవలసిన అవసరమున్నది. వాటిలోని కొన్నిటిని సమాధి చేయవలెను, మరి కొన్నిటి ఉద్దేశములను మార్చివేయవలెను. ఒక్క సంస్థను మాత్రమే కొనసాగించవలెను". (రిసాలా మఆరిఫ్ సెప్టెంబర్ 1993)

యదార్థమేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారము ముస్లిముల విద్యావంతులు ఆకాశము క్రింద నీచమైన ప్రాణులుగా మారినప్పుడు వారితో సమాజ ఐక్యతను ఆశించుట అవివేకమగును. ఎందుకనగా హృదయములను కలుపుట, వారిలో పరస్పర ప్రేమానురాగము, ఆప్యాయత కల్పించుట, అనంతరం మొత్తం సమాజములో ఐక్యత, ఏకీభావమును సృష్టించుట అల్లాహ్ తఆలా అవతారులు, సందేశహరులు చేయుదురు. ఇందుకు అల్లాహ్ తఆలా పదునాలుగవ శతాబ్ద ఆరంభములో అల్లాహ్ ఖలీఫా మహ్ది, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. ఆ మహా గొప్ప ఖలీఫాను اِجۡمَعُوۡا مَنۡ فِی الۡاَرۡضِ مِنَ الۡمُسۡلِمِیۡنَ لِیَجۡتَمِعُوۡا عَلٰی دِیۡنٍ وَّاحِدٍ (తజ్కిరహ్:490) అనగా భూమిపై నున్న ముస్లిములందరిని ఒక్క ధర్మముపై సమావేశపర్చుమని ఆదేశించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ప్రపంచములోని వివిధ ప్రాంతములలో అనగా యూరప్


ప్రో॥ Muhammad Saleem sb. 9949356387 9949146660

Love for All Hatred for None

మస్రూర్ హొటల్

టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.

నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**


| **ఇమామ్ వాక్యములు** | **"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer sb, Ameer zila warangal, (Telangana)*

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ਖ਼ਾਦੀਆਨ
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 02 MAY 2019 Issue No. 18

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

అయినను, ఆసియాలో నివసించుచున్నను సత్యస్వభావము కలగిన ప్రజలందరిని దైవ ఏకత్వము వైపు ఆకర్షించుట, అతని దాసులందరిని ఒక్క ధర్మముపై కూడబెట్టాలని అల్లాహ్ తఆలా ఆదేశించుచున్నాడు. ఇదే అల్లాహ్ తఆలా ఉద్దేశము. ఇందుకే నేను పంపబడినాను". (అల్ వసియ్యత్)

ఇదే విధముగా మరో చోట వారిట్లనిరి. "ఈ కాలపు సురక్షితమైన కోటను నేను. నాలో ప్రవేశించిన వాడు దొంగలు, దోపిడీదారులు, కఠినులు, క్రూరుల నుండి తన ప్రాణమును రక్షించుకొనును. కాని నా గోడల నుండి దూరముండదలచిన వానికి నలు వైపుల నుండి మరణము వచ్చే అవకాశమున్నది. అతని శవము కూడ సురక్షితముగా యుండదు". (ఫతహ్ ఇస్లాం:34)

కనుక నేడు ముస్లిం సోదరులకు మేము చెప్పదలచినదేమనగా ఐక్యతను స్థాపించు ఖిలాఫత్, ధర్మమును పూర్తి చేయగల ఖిలాఫత్, ఇస్లాం ద్వితీయ వైభవము, ఇస్లాం అంతర్జాతీయ విజయమునకు ఆధారమైన ఖిలాఫత్ మానవుని చేతుల మీద కాక అల్లాహ్ చేతుల ద్వారా స్థాపించబడినది. దానిని అహ్మదియ్య ఖిలాఫత్ రూపంలో అల్లాహ్ తఆలా ప్రారంభించెను. దీని నీడన నిలబడి ప్రస్తుత కాలంలో దజ్జాలీ కుట్రలు, కుతంత్రాల నుండి మోక్షము పొందవచ్చును.

సయ్యిద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లు ఉపదేశించిరి.

"మీ ఐక్యత ఖిలాఫత్‌తో ముడిపడియున్నదని గుర్తుంచుకొనుము. ఒక్క సమాజమును సిద్ధము చేయు కార్యము అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించబడెను. ఇది మరెవ్వరితో సాధ్యము కాదు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసలను ఏకైక సమాజముగా సిద్ధము చేయు కార్యమును ఈ కాలములో అల్లాహ్ తఆలా అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించెనని అల్లాహ్ ప్రమాణము చేసి ఈ మస్జిదులో ప్రకటించుచున్నాను. దీనితో సంబంధము తెంచుకున్న వ్యక్తి ఒకే సమాజము నుండి తన బంధమును తెంచుకొనును. పుణ్యము పేరున చేసినను అతని ఏ ప్రయత్నము ఎన్నడు సఫలము కాదు". (ఖుత్బా జుమా 16 జూలై 1993 మస్జిద్ ఫజల్ లండన్)

మన ప్రస్తుత ఇమామ్ సయ్యిద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ వార్షిక ఇజ్తిమా 2016 సందర్భమున తన సందేశములో ఇట్లు తెలిపిరి.

"ఇప్పుడు మీరు ఖిలాఫత్‌తో ముడిపడి యుంటెనే ధార్మిక, ప్రాపంచిక ప్రగతి, అభివృద్ధి పొందగలరని సదా గుర్తుంచుకొనుము. దీని ద్వారా మీరు ఐక్యతతో యుండగలరు. మీలో పరస్పరం ప్రేమ వృద్ధి చెందును. ... వాస్తవానికి ఖిలాఫత్ అల్లాహ్ తఆలా తరపున అందించబడిన ఒక గొప్ప వరము. అల్లాహ్ తఆలాయే ఖలీఫాను నియమించును. ఇరు వైపుల ప్రేమను కూడ అల్లాహ్ తఆలాయే ఏర్పరచును. ఇతరులెవరైనా చూడదలచినచో అతనికి ఈ సాక్ష్యమే సరిపోవును. అనగా ప్రతి శుక్రవారము రోజున ఇటు లండన్‌లో నా ఖుత్బా జరుగుచుండగా అటు ప్రపంచవ్యాప్త అహ్మదీయులందరు పూర్తి ఏర్పాట్లతో టి.వి. ముందు కూర్చొని ఎమ్.టి.ఏ. ద్వారా ప్రత్యక్షముగా దానిని వింటుంటారు. ఇంకా గృహములలో, మస్జిదులలో ఖుత్బా గురించి చర్చించుకుంటారు. ఇలా తమ ధార్మిక, ఆధ్యాత్మిక ప్రగతికి తగు ప్రయత్నములు చేయుదురు. ఇస్లాం ఈ ఐక్యతనే తన విశ్వాసులలో పుట్టించదలచెను. ఈ ఉద్దేశము అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా అద్భుతంగా పూర్తగుచున్నది".

కనుక ప్రస్తుత కాలములో ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ ద్వార మాత్రమే ప్రపంచ ముస్లిముల ఐక్యత, ముస్లిం సమాజనేకీబావము ముడిపడియున్నది. ఇక ముందు ప్రపంచ శాంతి స్థాపన కూడ అల్లాహ్ తఆలా ఏర్పాటు చేసిన ఖిలాఫత్‌పైనే ఆధారపడియున్నది. మేమి విషయమును ఎంతో గట్టిగా, నమ్మకముతో చెప్పగలము. ఎందుకనగా శాంతి స్థాపన కొరకు ప్రపంచములో నేటి వరకు చేయబడిన ప్రయత్నములన్నియు ఎన్నడు సఫలం కాలేదు. భవిష్యత్తులో కూడ ఈ ప్రయత్నములు ఐక్య రాజ్య సమితి స్థాయిలో జరిగినను, ప్రాంతీయ స్థాయిలో జరిగినను ఎన్నడు సఫలము కావు. ఎందుకనగా ప్రపంచములో శాంతి స్థాపన కొరకు చేయబడు ప్రతి కృషి స్వార్థము, అన్యాయము, అధికారమును కొనసాగించుటకు జరుగుచున్నది. వారి యుద్ధములు శాంతి స్థాపన కొరకు కాక వనరులను ఆక్రమించుకొనుటకు, తమ లాభముల రక్షణ, హద్దులు దాటి ప్రతీకారము తీర్చుకొనుట లేదా తమ వ్యతిరేకులను అవమానించి సర్వ నాశనం చేయుటకు జరుగుచున్నవి. వారి నాయకులు తమ గృహములో మాత్రము శాంతిని కోరుచున్నారు. కాని ఇతరుల గృహములలో రగిలిన అగ్ని పట్ల వారికి ఎలాంటి శ్రద్ధ లేనే లేదు.

ఈ పరిస్థితులకు అనుగుణంగా నేడు సంపూర్ణ న్యాయము, నిస్వార్థ మార్గదర్శనము చేయగల పిలుపు ఏదైనా యున్నదంటే అది అల్లాహ్ తఆలా ఈ కాలములో పంపిన న్యాయమూర్తి, నిర్ణయాధికారి పిలుపే. అతడు మాత్రమే న్యాయముతో విభేదాలను తీర్మానించును. ఏ చలాకీతనము, తెలివితేటలు తుదకు సత్య ప్రయత్నములు కూడ అంతర్జాతీయ సంక్షోభము నుండి ప్రపంచమును కాపాడుటలో సఫలము కాజాలవు. న్యాయమూర్తి, నిర్ణయాధికారి అయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత వారి పిలుపు ఇప్పుడు వారి ఉత్తరాధికారి పిలుపే. ఆ చెలిమ నుండే దాహము తీర్చుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తీసుకొచ్చిన ఆ కాంతితోనే చూచును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా ఖిలాఫత్ స్థాపన వాగ్దానమును పూర్తి చేసినట్లే కేవలం ఖిలాఫత్ ద్వారనే ప్రపంచములో శాంతి స్థాపన అను ఈ వాగ్దానమును కూడ పూర్తి చేయునని మేము విశ్వసించు చున్నాము. ఒక ధార్మిక మార్గదర్శకుని అనర్థ కోరికగా మీరు దీనిని భావించవచ్చు. కాని ఈ విషయము పూర్తి అగునట్లు ప్రపంచము ఒక రోజు చూడునని నేను నమ్ముచున్నాను. ఇన్ షా అల్లాహ్."

(ఖితాబ్ మన్‌హాయిమ్ జర్మని 2010)

ప్రస్తుత సంక్షోభము గురించి హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా వివిధ ప్రాంతములలో విభిన్న కోణములో ప్రపంచమునకు మార్గదర్శనము చేసిరి. శాంతి స్థాపన కొరకు ఇస్లామీయ బోధనలను స్పష్టము చేసినారు. ఈ సంక్షోభ కారణాలు, దీని పరిధి, దీని ఫలితములు, దీని నుండి మోక్షము పొందు మార్గములను వివరముగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా తెలిపిరి. వారు కేవలం మార్గదర్శనము చేయడమే కాక ఆచరణాత్మక చర్యలు కూడ చేపట్టిరి.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz